# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 29, జులై 2023 | 16 పేజీలు




## బాధిత మహిళలకు సహాయానికై సఖి సెంటర్‌లు



2వ పేజీలో...

# లోయర్ మానేరు డ్యాం 16 గేట్లు ఎత్తివేత



**56వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల**

**కరీంనగర్ ప్రభాతవార్త:** భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, సిపిలతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని లోయర్ మానేరు డ్యాం 16 గేట్లను మంత్రి గంగుల కమలాకర్ తెరిచారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఎక్కడా ఎటువంటి ఆస్తినష్టం గాని ప్రాణ నష్టం గాని వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నటులన మంత్రి తెలిపారు. కెనాల్‌ల ఓవర్ ఫ్లో కారణంగా రోడ్లపై నుండి వరద ప్రవహించడంతో అక్కడక్కడ కొంతమేర రోడ్లు డ్యామేజ్ అయ్యాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన వెనువెంటనే చర్యలు తీసుకోవడానికి అధికార యంత్రంగం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు ఎటువంటి చిన్న సంఘటన కూడా సంబంవించలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడ అంటు వ్యాధులు సంభవించకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మిడ్ మానేరు, ఎస్సా రెస్పి తుములు ఉన్నప్పటికి మోయతుమ్మెద వాగుల నుండి నియంత్రించలేని విధంగా నీరు వస్తుందన్నారు.

2లో..

# జల దిగ్బంధనంలో మంథని



8లో...

## గోదావరినది బ్యాక్‌వాటర్‌తో నీటమునిగిన పంటపొలాలు

## మంథని-భూపాలపల్లి రహదారిపై రాకపోకలు బంద్

## పలు గ్రామాల ప్రజలు పునరావాసకేంద్రాలకు తరలింపు

**మంథని - ప్రభాతవార్త :** గోదావరినది ఉగ్రరూపం దాల్చటంతో శుక్రవారం మంథని మండలంలోని గోదావరినది పరివాహక గ్రామాలన్ని జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. గురువారం సాయంత్రం నుండి క్రమ క్రమంగా గోదావరినది పెరుగుతుండటంతో శుక్రవారం తెల్లవారు జామున గోదావరినది పరివాహక గ్రామాలైన సిరిపురం, విలోచవరం, బెస్తెపల్లి, పోతారం, ఉప్పట్ల గ్రామాలతో పాటు మంథని పట్టణ శివారు గ్రామాలైన సూరయ్యపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు గోదావరి బా ్యక్‌వాటర్ వచ్చి చేరటంతో ప్రజలు గ్రామాలను ఖాళీచేస్తున్నారు.

# నెల రోజులకే కుంగిన కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు



2లో..

**మంత్రి గంగుల బాధ్యత వహించాలి: కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**


**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అభివృద్ధి చాటున జరుగుతున్న అవినీతి వల్ల నాణ్యత లోపించి ప్రారంభించిన నెల రోజులకే ఎక్కడికక్కడ కుంగి పోవడమో, పగిలిపోవడమో, ఊడిపోవడమో జరుగుతుందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నెల రోజులకే కుంగిపోయి సైడ్ వాల్స్ పగిలిపోయాయని, కనిపించకుండా ఉండడానికి కవర్లు వేసి దాచే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు.

## నవాబుపేట వాగులో పడి కొట్టుకుపోయిన

# రైతు గల్లంతు

**సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ వాగు నీటిలో పడి కొట్టుకుపోయిన ఎడెల్లి రాజయ్య (50) అనే రైతు శుక్రవారం రోజున సాయంత్రం సమయంలో గల్లంతు అయినట్లు స్థానికులు తెలిపారు.



2లో...

# బాధిత మహిళలకు సహాయానికై సఖి సెంటర్‌లు

మొదటి పేజి తురువాయి..

**- బాధితులు సద్వినియోగం చేసుకోవాలి - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బాధిత మహిళలకు సహాయం కల్పించేందుకు వాన్‌స్టాఫ్ సఖి సెంటర్ ద్వారా అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారంర పట్టణంలోని ధరూర్ క్యాంపు సమీపంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్ర భవనాన్ని మంత్రి ప్రారంభోత్సవం చేశారు. తొలుత పూజ కార్యక్రమాలు నిర్వహించి కేంద్రంలోని పలు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహిళల ప్రతి సమస్య కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం చూపడానికి సఖి కేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. సఖీ కేంద్రం సేవల వివరాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేస్తూ విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు, గ్రామీణ ప్రాంత మహిళా ఉద్యోగులకు సఖి కేంద్రం ద్వారా అందించే న్యాయ, వైద్య, కౌన్సిలింగ్ సేవల వివరాలను తెలియజేయాలని అన్నారు. సామాజిక బాధ్యతతో సాటి మహిళలకు సహాకారం అందించాలని సఖి కేంద్రానికి ప్రహారీ గోడ నిర్మించేందుకు నిధులు సమకూర్చుతామని, సెక్యూరిటీ కల్పనకు ఎస్‌పి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ, భరోసా కల్పించేందుకు సఖి వాన్ స్టాప్ కేంద్రం దోహదపడుతుందని అన్నారు. 5 రకాల సేవలు అందించే వివరాలపై విస్తృత ప్రచారం కల్పించాలని సుమారు 68 వేల మందికి పైగా సఖి కేంద్రం సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను బాధిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ మహిళలపై పలు ప్రాంతాల్లో జరిగిన లైంగిక వేధింపుల నేపథ్యంలో నిర్భయ చట్టం అమలులోకి రావడం జరిగిందని అన్నారు. 2019 ఏప్రిల్‌లో సఖి కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లోని బాధిత మహిళలకు కౌన్సిలింగ్, వైద్య సేవలు, న్యాయ సహకారం, పోలీసుల సహకారం అందించడం జరుగుతుందని, బాధితురాలికి 5 రోజుల పాటు షెల్టర్ ఇవ్వడం జరుగుతుందని



అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో సఖి కేంద్రాలు నిర్వహిస్తారని అన్నారు. దోషికి శిక్షపడే విధంగా న్యాయ సహకారం సఖి కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందని, పోలీసుల రక్షణ కల్పించడంతో పాటు వైద్య సెలవు అందించడం జరుగుతుందని అన్నారు. మహిళల చట్టాలపై స్వయం సహాయక సంఘాలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు పనిచేసే చోట మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ బాధితురాలికి చట్ట పరంగా సహకారం అందించేందుకు సఖి కేంద్రం పనిచేస్తుందని, అదేవిధంగా భరోసా కేంద్రాల ద్వారా కూడా సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి రక్షణకు షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ వేధింపులకు గురైన మహిళలకు సఖీ కేంద్రం సేవలందిస్తుందని అన్నారు. కేంద్రం ద్వారా సహకారం పొందిన మహిళలు వారి జీవితాన్ని విజయవంతంగా భవిష్యత్ ప్రణాళికలతో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీలత, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జయశ్రీ, సఖి కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మత్తులు చేపట్టాలి

**నష్టపోయిన వాటికి ప్రతిపాదనలు తయారుచేయాలి**

**అదికారులు అలసత్వం ప్రదర్శించవద్దు**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మత్తులు, పునరావాస కార్యక్రమాలు, నష్టపోయిన వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదేశించారు. శుక్రవారం రోజున క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత 3 రోజుల నుండి జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు, కాలనీలు, వీధుల్లో వర్షపు నీటితో రోడ్లు, మురికి కాలువల్లో నీటి నిల్వలు చేరడం జరిగాయని, వాటిని తొలగించే పనులు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా రసాయనాలు స్ప్రే చేయాలని అన్నారు. వివిధ గ్రామాలు, పట్టణాలకు వెళ్లే కల్వర్టులు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రవాణాకు అంతరాయం కలుగకుండా చేపట్టాలని అన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లు భవనాలు, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు వారి ఆదీనంలోని రోడ్ల పరిస్థితులు పరిశీలించి దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎస్టిమేట్‌లు తయారు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించి, వేడి భోజనం, వేడి చేసి చల్లార్చిన నీటిని వడబోసి తాగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంటురోగాలు ప్రబలకుండా అవసరమైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. హైరిస్క్ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం విషయంలో అప్రమత్తం చేయాలని స్థానిక సర్పంచుల సహకారంతో క్యాంపులు నిర్వహించాలని, త్రాగు నీటి



ట్యాంకులను ఫ్లోరినేషన్ చేయాలని, పైపులైన్ లీకేజిలను గుర్తించి సరిచేయాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సరైన సమయంలో భోజన సౌకర్యాలు, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించే విధంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్లకు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, టిఎస్ దివాకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులకే కుంగిన కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు

మొదటి పేజి తురువాయి..



వాహనాలు వెళ్లకుండా టిప్పర్ అడ్డం పెట్టి పోలీసులను కావలి పెట్టారని అవినీతి భాగోతం బయట పడకుండా ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. చిత్త శుద్ది ఉంటే కాంట్రాక్టర్‌పై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే విధంగా మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంలు కొట్టుక పోయాయని, స్మార్ట్ సిటీ పనులు నాణ్యత లోపం వల్ల ఫుట్ పాత్ టైల్స్ ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయని, కూడల్ల అభివృద్ధి చాటున పెద్ద ఎత్తున స్కాం జరిగిందని, వీటన్నిటికి మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, శ్రవణ్‌నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, గడ్డం విలాస్‌రెడ్డి, దన్న సింగ్, సయ్యద్ ఖంరొద్దిన్, ఎండి. చాంద్, చంద్రయ్య గౌడ్, జీడి రమేష్, దండి రవీందర్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్, షేక్ పేహెన్ష, మామిడి సత్యనారాయణ, కంకనాల అనిల్‌కుమార్, తమ్మిడి ఎజ్రా, మహమ్మద్ భారీ, శ్రీకర్, ఇమామ్, జిలకర రమేష్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లోయర్ మానేరు డ్యాం 16 గేట్లు ఎత్తివేత

మొదటి పేజి తురువాయి..





ఇప్పటివరకు ఎటువంటి చిన్న సంఘటన కూడా సంబంవించలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడ అంటు వ్యాధులు సంభవించకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మిడ్ మానేరు, ఎస్సా రెస్పి తుములు ఉన్నప్పటికి మోయతుమ్మెద వాగుల నుండి నియంత్రించలేని విధంగా నీరు వస్తుందన్నారు. ఎల్ఎండి 24 టిఎంసీ సామర్థ్యం గల నీటిని మాత్రమే నిలువ చేసుకోవడానికి అవకాశం ఉందని, ఎగువ నుండి ఎల్ఎండికి 22 టిఎంసీల నీరు వచ్చిందని అన్నారు. మెయతుమ్మెద వాగు ప్రస్తుతం 55వేల క్యూసెక్ నీటితో ప్రవహిస్తుందని, మిడ్ మానేరు నుండి లక్ష క్యూసెక్‌లతో మొత్తం ఎల్ఎండిలో లక్షా యాభై ఐదు వేల ఇన్ ఫ్లో నీరు వచ్చి చేరిందన్నారు. దీంతో 56 వేల క్యూసెక్‌ల నీటిని గోదావరిలోకి విడుదల చేయడం కొరకు ఎల్ఎండి గేట్లను తెరవడం జరిగిందన్నారు. ఎల్ఎండికి ఎగువ నుండి వచ్చే నీటి ఆధారంగా ఔట్ ఫ్లో పెఓంచడం, తగ్గించడం జరుగుతుందన్నారు. దిగువకు నీటిని విడుదల చేయడం ద్వారా ఎక్కడ ఎటువంటి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. లోయర్ ప్రామినేడ్ 80వేల క్యూసెక్‌ల నీటిని, అప్పర్ ప్రామినెడ్‌ను 2,70,000 క్యూసెక్‌ల నీటిని తట్టుకునేలా డిజైన్ చేయడం జరిగిందన్నారు.

# నవాబుపేట వాగులో పడి కొట్టుకుపోయిన రైతు గల్లంతు

మొదటి పేజి తురువాయి..



వివరాల్లోకి వెళితే ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావికి విద్యుత్ కనెక్షన్ పునరుద్దరణ నిమిత్తం సాయం చేయడానికి వెళ్ళిన రాజయ్య ప్రమాదవశాత్తు వాగు నీటిలో పడి అదే నీటి వేగానికి కొట్టుకు పోయి గల్లంతు అయినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ ప్రమాదఘటన వివరాలు ఆరా తీశారు. వాగు ఒడ్డు వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వెంటనే గజ ఈతగాళ్ళ సాయంతో గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ ప్రయత్నాల్ని ముమ్మరం చేసినట్లు ఎస్సై సామల రాజేశ్ తెలిపారు. శుక్రవారం రోజున రాత్రి 09 గంటల వరకు కూడా రైతు ఆచూకీ లభ్యం కాలేదు. అయితే ఈ ప్రమాదంలో రాజయ్య క్షేమంగా ఉన్నాడా లేదా ప్రమాదంలో చిక్కి మరణించాడా తెలియాల్సి ఉన్నది. వాగు ఒడ్డు వద్ద కుటుంబ సభ్యుల రోదన హృదయవిదారకంగా మారింది.



# ఖాతాదారులకు ఎన్నో సేవలు అందిస్తున్న గాయత్రి బ్యాంక్

**-కో ఆపరేటివ్ బ్యాంకులలో గాయత్రి ప్రత్యేక స్థానం**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :






ఖాతాదారులకు అనేక సేవలందిస్తూ కో ఆపరేటివ్ బ్యాంకు రంగంలో ప్రత్యేక స్థానం గాయత్రి బ్యాంకు సాధించడం గొప్ప విషయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన భవనను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పిచైర్పర్సన్ దావ వసంతసురేష్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ ప్రైవేటు కో ఆపరేటివ్ బ్యాంకులు కొత్త కొత్త స్కీములతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.గాయత్రి బ్యాంకు ప్రారంభించిన కొద్ది సంవత్సరాలలోనే పట్టణంలో మొదలై జిల్లా రాష్ట్రం ఇతర రాష్ట్రాలలో ప్రారంభించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.కో ఆపరేటివ్ రంగంలో ఖాతాదారులకు ప్రత్యేక సేవలు అందిస్తూ రుణాలతో పాటు ఇతర వ్యాపార వ్యవహారాలలో ముందుంటూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం గర్వకారణం అన్నారు.జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందించడంతో పాటు అనేకమంది యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించడం దేశవ్యాప్తంగా కార్పొరేట్ రంగంలో గొప్ప పేరు సాధించడం మన జగిత్యాలకే గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్య బ్యాంక్ అధ్యక్షులు ముత్యాల లక్ష్మారెడ్డి,బ్యాంక్ సిఈవో వనమాల శ్రీనివాస్,సభ్యులు రాజిరెడ్డి, సత్యం,అశోక్,శ్రీనివాస్,విజయ్,మాధవి,సౌజన్య, గంగాధర్,సతీష్,రవికుమార్,పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు చెరువులు కుంటలు ఇల్లు నీళ్లు నిలిచిన ప్రాంతాలను శుక్రవారం ఎలిగేడు ఎంపీప తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలో అత్యధిక వర్షపాతం నమోదై ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. భారీ వర్షాలకు ఎలిగేడు మండల కేంద్రంలో పెట్రోల్ పంపు వద్ద రహదారి మీద నుండి నీళ్లు ఎక్కువ రావడంతో రాకపోకలకు అంతరాయం కలిగినందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను,నీళ్లు నిలిచిన ప్రాంతాలను పరిశీలించి క్లోరినేషన్ దోమలు వ్యాప్తి చెందకుండా పిచికారి చేయించాలని సూచించారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీఓ అనిల్‌రెడ్డి,జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,పిఆర్ఎఈ జగదీశ్వర్,సర్పంచులు సింధుజ,మాడకొండల్‌రెడ్డి,గొల్లె కావేరి,ఐలయ్య యాదవలతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం జాప్యంపై కాంగ్రెస్ నాయకుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పొంగి పొర్లుతున్న గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగు ఎదుట వంతెన నిర్మాణంపై జరుగుతున్న నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తుండి, తొమ్మిది ఏళ్లుగా రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గం రాజకీయ జన్మనిచ్చిందని చెప్పుకోవడం తప్ప , సిద్దిపేట-కామారెడ్డికి ప్రధాన మార్గమైన లింగన్నపేట బ్రిడ్జి నిర్మించడంలో విఫలమయ్యారని ఎద్దేవచేశారు. ప్రతి ఏట ఎగువ మానేరు ప్రాజెక్టు పొంగి ప్రవహించినప్పుడు లింగన్నపేట వాగు ఉధృతంగా ప్రవహించి మండలానికి రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. రెండు రోజులుగా వాగు ఉప్పొంగి ప్రవహించడంతో మండలానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సెన్ ఎన్నికల ముందు హడావిడిగా నిధులు మంజూరు చేస్తున్నట్లు జీవో జారిచేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఎనమిది నెలలు దాటుతున్న పనులు మొదలు కాకపోవడం మంత్రి నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఇప్పటికైన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుని ప్రాంత ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఒరుగంటి నర్సింలు, రాజబోయిన లచ్చయ్య, ప్రభాకర్, కిష్టాగౌడ్, జంగం రాజు, అప్సరీలు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

మంథని – ప్రభాతవార్త

భారీవర్షాలు వరదలతో గోదావరినది పరివాహక గ్రామాల ప్రజలను ముంపుకు గురైయ్యే ప్రాంతాల వారిని శుక్రవారం మంథని ఎంపిడివో రమేష్ తన సిబ్బందిద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గోదావరినది పరివాహక గ్రామాల్లో ముంపుకు గురైయ్యే ప్రాంతాలను గుర్తించి వారిలో బెస్తపల్లి, పోతారం, ఉప్పట్ల, ఎక్లాస్‌పూర్, సూరయ్యపల్లి తదితర గ్రామాల ప్రజలను వరద పరిస్థితిని వివరించి వారి విలువైన వస్తువులను జాగ్రత్తపర్చుకునే విధంగా చూసి వారిని ఆయా గ్రామాల్లోని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా పునరావస కేంద్రాల్లో ఉన్నవారికి కావల్సిన సౌకర్యాలను ఎంపిడివో తన సిబ్బంది ద్వార ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంత ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**మెజార్టీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అధికారులు గైర్హాజరు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మొక్కుబడిగా కొనసాగింది. మెజార్టీ సభ్యుల కోరం, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకాకుండానే సమావేశం నిర్వహించి ముగించారు. లూజు ఫోల్స్ ఏర్పాటు చేయకపోవడంతో వ్యవసాయబావుల వద్ద రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంవత్సరం క్రితం లూజు ఫోల్స్‌కై దరఖాస్తు చేసిన ఇప్పటివరకు ఫోల్స్ ఏర్పాటు చేయకపోవడంపై ఎంపిటీసీ సభ్యులు రాజేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందుకు సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు స్పందిస్తు సబ్‌స్టేషన్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో ఫోల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులను ప్రశ్నించగా, వచ్చిన దరఖాస్తుల తుది విచారణ అనంతరం గ్రామ సభ నిర్వహించి లబ్దిదారులను ప్రకటిస్తామని తహసీల్దార్ మదుసుదన్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. మండల కేంద్రంలోని 9వ వార్డులో మిషన్ భగిరథ నీళ్ల రావడంలేదని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భారీగా వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ వంగ కరుణ అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో మందులు ఇవ్వడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఎంపీపీ వైద్యాధికారి స్రుజన్‌ను ప్రశ్నించగా అలాంటి మందుల కోరత ఏమి లేదన్నారు. ఆస్పత్రిలో ఏమైన మందుల కోరత ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకరావాలని మునుముందు మందులు ఇవ్వడంలేదన్నది పునరావృత్తం కాకూడదని ఎంపీపీ ఆదేశించారు. కోరం లేకుండానే మొక్కుబడిగా సమావేశం పూర్తి చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దోసల లత, ఎంపీడీవో శ్రీనివాస్, సెస్ ఎఇ రుషిక, మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజలతో పాటు కేవలం ఇరువురు సర్పంచ్‌లు నల్గురు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుడు గుండెపోటుతో మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ గ్రామపంచాయితీ పారిశుద్ధ కార్మికుడు ఆరేపెల్లి పోచయ్య(65)అనే వ్యక్తి గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. గ్రామపంచాయితీ కార్మికుడు ఆరెపల్లి పోచయ్యకు గురువారం అర్ధరాత్రి గుండెల్లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జిపి కార్మికుడు పోచయ్య మృతిచెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ ఉండింటి సులోచనశ్యామ్‌సోన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరెపల్లి కిరణ్, రామగిరి ఆంజనేయులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శం.. ఎస్సై అంజనేయులు

**-రోడ్డుల మరమ్మతులు చేయించిన వైనం**

**-ప్రారంభమైనా రాకపోకలు**

**-రవాణా కష్టాలు తీర్చిన పోలీస్**

**-హర్షం వ్యక్తం చేస్తున్న మండలవాసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మపల్లి గ్రామాల్లో వాహనాల రాకపోకలను ప్రారంభించేలా ఎస్సై అంజనేయులు మరమ్మతు పనులు శ్రీకారం చుట్టారు. మండలంలోని ప్రజల రవాణా కష్టాలను తీర్చి పలువురికి ఎస్సై అంజనేయులు ఆదర్శంగా నిలిస్తున్నాడు. శుక్రవారం మండల కేంద్రంలోని కొండ చెరువు మత్తడి దూకడంతో కోనరావుపేట నుంచి నిమ్మపల్లి గ్రామానికి వెళ్లెందుకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్పందించిన ఎస్సై అంజనేయులు జేసీబీ సహాయంతో రోడ్డు పై నిలిచిన వరద నీరంతా దిగువకు పంపేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్ మత్తడి దూకడంతో తండా వద్ద ఉన్న వంతెన వరద ఉధృతికి పాక్షికంగా దెబ్బతింది. దీంతో ఆ వంతెన





మీదుగా ద్విచక్ర వాహనాలు మాత్రం వెళ్లెందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. కానీ వంతెన మరమ్మతుకు టిప్పర్,జేసీబీ సహాయంతో మట్టిని తరలించి, తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి, వాహనాల రాకపోకలు ప్రారంభం అయ్యేలా ఎస్సై అంజనేయులు కృషి చేశారు. దీంతో వాహనాల రాకపోకలతో పాటు ప్రజలకు రవాణా ఇక్కట్లు లేకుండా చేసిన ఎస్సై మండల వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులు ఆధైర్యపడవద్దు

**- ఎమ్మెల్యే రమేష్ బాబు**

కథలాపూర్, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఆధైర్యపడవద్దని వేములవాడ నియోజకవర్గ ఎమె ్మల్యే రమేష్‌బాబు అన్నారు. మండలంలో ఎడతెరిపు లేకుండా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను, కొట్టుకుపోయిన రోడ్లను, తెగిపోయిన చెరువులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సిరికొండ-తక్కలపల్లి గ్రామాల మధ్య రోడ్డు కొట్టుకుపోయిందని, తాండ్రియాల-గంబీర్‌పూర్ వాగు ప్రాంతంలో రోడ్లు ధ్వంసం అయ్యిందని, వెంటనే మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, వైస్ ఎంపీపీ



కిరణ్‌రావు, నాయకులు నాగేశ్వర్‌రావు, గంగాప్రసాద్, పోతు సిందూజశేఖర్, సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పర్యటన

కోరుట్ల, ప్రభాతవార్త



రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి పరిశీలించి, నిరాశ్రయులైన కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో చాలా కుటుంబాల్లో ఇండ్లలో వరదనీరు చేరి నిత్యావసర వస్తువులతో పాటూ ఇంట్లోని సామాగ్రి తడిపోయాయన్నారు. వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ. 10వేల ఆర్థికసాయం అందజేయాలన్నారు. వరదలతో రోడ్లు, బ్రిడ్జీలు అనేక చోట్ల తెగి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి, రాకపోకలు సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజరెడ్డి, పట్టణాధ్యక్షుడు మేకల రమేష్, బత్తిని భూమయ్య, నాగభూషణం, చాంద్, మహేందర్‌గౌడ్, నర్స య్య, మహిపాల్‌రెడ్డి, రమేష్, దివాకర్‌రెడ్డి, సుధీర్, నాగరాజు,రవి, కిరణ్, షకీర్, సాగర్, హరిష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

**- గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం పోలీసులకు అవసరమని గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరువాత గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం మొదటి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా నూతన ఎసిపి తుల శ్రీనివాస రావుకు గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ మొక్క అందజేసి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ముందు ఆవరణలో మొక్కను నాటి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, వర్టికల్స్ విధానాన్ని అమలు చేయాలని, బ్లూకోట్ విధులు, పెట్రోకార్ విధులు, ఫిటిషన్ మెనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ పని తీరును రిసెప్షన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగాఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెదలాలని అన్నారు. 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జీ నిర్మాణంలో జాప్యంతోనే అవస్థలు

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని రామాజీపేట్ గ్రామాల మధ్య బతుకమ్మ మడుగు వద్ద అసంతృప్తిగా నిర్మాణంతోనే ప్రజలు అవస్థలు పడుతున్నాయని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ నాయకులు పడాల తిరుపతి అన్నారు. శుక్రవారం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి, మాట్లాడుతూ 3నెలలో భూమిపూజ చేసిన బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికి పూర్తి చేయకపోవడం, గ్రావెల్‌లు నాణ్యమైన మట్టి వాడాల్సి న కాంట్రాక్టర్ దగ్గరిలోని చెరువు నుండి తెచ్చిన మట్టి వాడడంతో రహదారి బురదమయంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల మహేష్, నాయకులు శంకర్, శ్రీకాంత్, తిరుపతి, గంగాధర్, ఆనంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంను తరలించాలని ధర్నా

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేంద్రంలోని కోళ్ల ఫారంను తరలించాలని గ్రామ ప్రజలు శుక్రవారం ధర్నాకు దిగారు. కోళ్ల ఫారం వద్ద బైఠాయించి, వెంటనే కోళ్ల ఫారంను ఇక్కడి నుంచి తరలించాలని, కోళ్ల ఫారంతో తాము చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిరసన తెలిపారు. కోళ్ల ఫారంలో సదరు యాజమాని పరిశుభ్రత పాటించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, చుట్టూ పక్కల ఉన్న ప్రజలు ఈ దుర్వాసన వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని తెలిపారు. గతంలో జిల్లా అధికారులకు కోళ్ల ఫారంను తొలగించాలని ఫిర్యాదు చేయగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టారని వారు వాపోయారు. దీంతో విషయం తెలుసుకున్న మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, ఎంపీవో వేణు మాధవ్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్ అక్కడికి చేరుకొని ప్రజలను సముదాయించారు. దీంతో వారు ఎంతకు వినకపోవడంతో కోళ్ల ఫారం యాజమాని నూనె కొమురయ్యతో మాట్లాడారు. కోళ్ల ఫారం యాజమాని కొమురయ్య తనకు గడువు కావాలని, అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా కోళ్ల ఫారంచుట్టూ పరిశుభ్రత పాటిస్తానని, 01.03.2024 వరకు కోళ్ల ఫారంను తరలిస్తానని పంచాయతీ కార్యదర్శికి రాత పూర్వకంగా కాగితం రాసివ్వడంతో ధర్నా విరమించారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గని కాన్ఫరెన్స్ హాల్‌లో గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు గని అధికారులు శుక్రవారం కౌన్సె లింగ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ నాగాల వల్ల కుటుంబం ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పిల్లల భవిష్యత్ బాగుండదని, కంపెనీ నియమ, నిబంధనలను అనుసరించి క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కౌన్సె లింగ్‌కు 22 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరై వారి సమస్యలను తెలియజేసి, ఇక ముందు గైర్హాజరు లేకుండా విధులకు హాజరవుతామని తెలిపారు. కార్యక్రమంలో గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నృత్యోత్సవాలకు జగిత్యాల విద్యార్థులు

జగిత్యాల,ప్రభాతవార్త :

భారత ప్రభుత్వం,తిరుమల తిరుపతి దేవస్థానం అభినయ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నృత్యోత్సవాలు మహతి ఆడిటోరియం తిరుపతిలో జరిగిన ప్రదర్శనలో జగిత్యాల మేదిని కళాని క్షేత్రం కూచిపూడి గురువులు భుజం గరావు బొమ్మిడి నరేష్ వారి విద్యా ర్థులు జంగిలి ప్రవిష్ణ,అక్షర,శ్రీహిత,అనిరుద్,మానియా,హరిణి,శాన్వి పాల్గొన్నారు.






## మాడ్రన్ స్మశాన వాటిక ధ్వంసం

కోరుట్ల, ప్రభాతవార్త

బుధవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలతో కోరుట్ల పట్టణంలో జల దిగ్భందంలో చిక్కుకుంది. కాగా పట్టణంలోని పూలువాగు పక్కనే ఇటీవల అధునాతన సౌకర్యాలతో మాడ్రన్ స్మశాన వాటిక నిర్మించారు. భారీ వర్షాలతో స్మశాన వాటికలోకి నీరు చేరడంతో స్మశాన వాటిక ధ్వంసం అయ్యింది. వాగు ప్రవాహ ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయడం భారీగా వచ్చిన వరదతో స్మశాన వాటిక చివరి గోడ కూలి వరద నీరు స్మశాన వాటికలోకి ప్రవేశించడంలో పూర్తి స్థాయిలో దెబ్బతింది.

## తాళ్లచెరువును పరిశీలించిన ఆర్డీఓ

కోరుట్ల, ప్రభాతవార్త



గత రెండు రోజుల క్రితం భారీ వర్షాలతో తాళ్లచెరువు మత్తడి దూకి ప్రవహించడంతో వరద నీరు ఇండ్లలోకి చేరింది. ముంపుకు గురైన ప్రాంతాలను, చెరువులను ఆర్డీఓ రాజేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. వరద నీరు చేరిన ప్రాంతాలను, నాలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహశీల్దార్ రాజేష్, ఆర్ఐ భూమేశ్వర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు భూమి కేటాయించాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఇండ్లు లేని నిరాశ్రయులు పూలే-అంబేడ్కర్ నగర్‌లో సీపీఐఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, వారికి 54జీఓ ప్రకారం పట్టాలు, కరెంటు, మంచినీల్లు అందిచాలని కోరుతూ ఆర్డీఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతినాయక్ మాట్లాడుతూ పట్టణంలో 12వందల మంది నిరాశ్రయులు గత 110రోజల నుండి సంగెం రోడ్డు జంబిగద్దె ప్రాంతంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 923లో 52ఎకరాల స్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్నారని, వారికి పట్టాలు అందించాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ బారం మోయలేక ఇల్లు నిర్మించుకుంటే రెవెన్యూ సిబ్బంది జేసీబీతో వచ్చి ఇల్లను కూలగొట్టాడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోసన్న, రజియాసుల్తానా, ఆవాజ్, శంకర్, నాగరా, రమేష్, కొండన్న, యశోధ, పవిత్ర, నర్స య్య, ముబినా, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి బ్రిడ్జి నిర్మాణం చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి మండలంలోని సిరికొండ-తక్కలపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు తెగిపోయిందని, ఆ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్స రం కూడా భారీ వర్షాలతో ఈ రోడ్డు తెగిపోయిందని, రోడ్డు ప్రాంతంలో వేస్తున్న పైపులు ప్రతి వర్షానికి కొట్టుకుపోతున్నాయని, ఆ ప్రాంతంలో బ్రిడ్జి ఏర్పాటు చేస్తే సమస్య ఉండదన్నారు. ఎమె ్మల్యే స్పందించి చెడిపోయిన రోడ్లు, చెరువులకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి సత్యం, శ్రీనివాస్, మహేష్, రాజు, రాందాస్, రాజరెడ్డి, రాహుల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జగిత్యాల పట్టణంలో వరదలు ముంచెత్తాయి.ఎడతెరిపి లేని వర్షాల వల్ల జగిత్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు వరదలతో జలమయమయ్యాయి.జగిత్యాల పట్టణంలోని మోతెవాడ, అరవిందనగర్, చిలుకవాడ,గోవిందపల్లి,కృష్ణానగర్,ఖిల్లాగడ్డ,గాంధీనగర్,వెంకటాద్రినగర్,తదితర ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తడంతో ఇళ్లలోకి నీరుచేరగా ప్రజలకు ఇబ్బందులు పడ్డారు.దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఇళ్ల నీటిలో మునిగిపోయినా కుటుంబాలకు జగిత్యాల పట్టణంలో తలదాచు కునేందుకు కొన్ని చోట్ల ఇళ్ళ నీటిలో మునిగిపోయిన కుటుంబాలకు జగిత్యాల పట్టణంలో తలదాచుకునేందుకు కొన్నిచోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి భోజన వసతితో వ్యాధులు ప్రబలకుండా వైద్య పరీక్షలు నిర్వహించారు.శుక్రవారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సందర్శించి ఆశ్రమం పొందుతున్న వారిని పరామర్శించి వసతులు,ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.దేవిశ్రీ గార్డెన్ కేంద్రంలో అరవిందనగర్‌కు చెందిన గర్భిణీ ఒర్సు రక్షిత ఆశ్రయం పొందుతుండగా మోతెవాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు డాక్టర్ స్వాతి లక్ష్మణ్ గర్భిణీకి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు.దాంతో పాటు కేంద్రంలోని పిల్లలు,తదితరులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి మందులు అందించారు.మెరుగైన చికిత్స కోసం గర్భిణీ ఒర్సు రక్షితను వైద్య సిబ్బంది 108 వాహనంలో జగిత్యాల మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.కార్యక్రమంలో మెతెవాడ అర్బన్ ఆసుపత్రి సూపర్వైజర్ సుజన్‌కుమార్,ఎఎన్‌ఎంలు శిరీష,పద్మ,ఆశా కార్యకర్తలు వసంత,లావణ్య, మంజుల, సంధ్య,విజయలక్ష్మి,మున్సిపల్ శాఖ నుండి గంగనర్సయ్య,తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రిజర్వేషన్ల వ్యతిరేక వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

స్వార్థ రాజకీయా ప్రయోజనాల కోసం ఓసి పేదల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వ్యతిరేకంగా మాట్లాడిన ఎమ్మెల్సీ మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఓసి సామాజిక సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది.లేకుంటే రాజకీయంగా జీవన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో పద్మనాయక కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించిన ఓసి,రెడ్డి,వైశ్య సంఘాల ఐకాస నాయకులతో సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడారు.తన రాజకీయ లబ్దికోసం పేద రెడ్లకు నష్టం కలిగేలా 5 శాతం రెడ్లకు రిజర్వేషన్లు ఇస్తున్నారని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కనీస అవగాహన లేకుండా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడడం శోచనీయమన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అనేవి ఓసి సామాజిక వర్గీయులైన రెడ్డి,వైశ్య,బ్రాహ్మణ,వెలమ,కమ్మ,మార్వాడి,క్షత్రియ కులాలు,రిజర్వేషన్లు అందని ముస్లిం తదితరుల పేదలందరికీ వర్తించేవని,కేవలం రెడ్లకు మాత్రమే కాదని అవగాహన లేకుండా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓసిల జనాభాపై తప్పుడుగా జీవన్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు అంజిరెడ్డి,రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణ, రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మాస్టర్ల కొరకే పరిమితమైన సేఫ్టీ కమిటీలు

**- ఎఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 సిహెచ్‌పిలో గుట్టు చప్పుడు కాకుండా, కనీసం బైలాస్ పాటించకుండా సేఫ్టీ కమిటీలు వేస్తున్నారని ఎఐటియుసి సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి కె.రాజరత్నం ఆరోపించారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కేవలం ఉచిత మాస్టర్‌లకు పరిమితమైంది గుర్తింపు టిబిజికెఎస్ సంఘమని, కనీసం కార్మికులకు సైతం ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా కార్మికుల సమస్యలను పరిగణలోకి తీసుకోకుండా, కనీసం మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్స్, సేఫ్టీ ఆఫీసర్ లేకుండా రక్షణపై ఎటువంటి చర్చ లేకుండా, కార్మికుల పని ప్రదేశాల్లో ఇటువంటి పరిస్థితులు ఉన్నాయో కనీసం చూడకుండా సేఫ్టీ కమిటీలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. సేఫ్టీ కమిటీలు, మైన్స్ కమిటీల ఫంక్షనింగ్ సరిగ్గా లేకపోవడం వల్ల ఆర్జీ 2 ఏరియాలో చాలా సమస్యలు పేరుకుపోతున్నాయని, కార్మికులు ఇబ్బందికర పరిస్థితిలో పని చేస్తున్నారని అన్నారు. కార్మికుల రక్షణపై నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఎఐటియుసి పక్షాన హెచ్చరించారు. సమావేశంలో నాయకులు అన్నారావు, బి.శ్యాంసన్, బుర్ర తిరుపతి, గంధం సాంబ శివ రావు, రవీందర్, రవి కుమార్, శంకర్ తదితరులున్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామ శివారులో వెహికల్ తనిఖీల్లో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. సరైన పత్రాలు లేని వాహనాల మీద జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికావద్దని వాహనదారులకు సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన వాహనంపైన ముగ్గురు ప్రయాణించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహన తనిఖీల్లో సిబ్బంది రవీందర్ పాల్గొన్నారు.

## రవీంధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవీంధర్ జన్మదినం సందర్భంగా ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రవీంధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బలభక్తుల కిషన్,మాజీ సర్పంచ్ రంగు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఊట్కూరి ధర్మేంధర్‌గౌడ్ గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను శుక్రవారం జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులకు 14 వేల రూపాయలు,25 కిలోల బియ్యం అందజేశారు.రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు కరబూజ తిరుపతిగౌడ్,బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,గౌడ సంఘ నాయకులు విక్కుర్తి నాగరాజుగౌడ్,స్థానిక ఉప సర్పంచ్ కోలాపురం రమేష్,మాజీ ఎంపిటిసిలు గంగుల మల్లేష్‌యాదవ్,బల్కం మల్లేశంయాదవ్,కొత్తూరి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందజేత

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాలలోని 12వ వార్డుకు చెందిన ఒరుగంటి శ్రీనివాస్,నక్క శశిధర్‌ల ఇండ్లు కూలిపోగా, జగిత్యాల 12వ వార్డు బిజెపి నాయకులు నక్క జీవన్ ద్వారా వారి పరిస్థితి తెలుసుకొని ఆ రెండు కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీచేసిన బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్,ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్,జగిత్యాల దళితమోర్చా పట్టణ శాఖ అధ్యక్షులు నక్క జీవన్,పులి శ్రీధర్,బిజెపి కార్యకర్తలు బొల్లారం కళ్యాణ్‌బాబు,గంగాధర్,రాజు పాల్గొన్నారు.

## 'అవ్వా బాగున్నావా' అంటూ మొక్కజొన్న కంకులు కొనుగోలు చేసిన మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అవ్వ బాగున్నావా అంటూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మొక్కజొన్న కంకులు కొనుగోలు చేసి,అక్కడే కొంతసేపు కంకులు అమ్మే ఆ అమ్మతోని మాట్లాడుకుంటూ సేద తీసుకున్నాడు.జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి ధర్మపురి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం జగిత్యాల రూరల్ మండల జాబి తాపూర్ గ్రామ శివారు వద్దరోడ్డు ప్రక్కన మొక్కజొన్న కంకులు కాలుస్తున్న ఓ మహిళ దగ్గరికెళ్లి కంకులు కొనుగోలు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి.

## సిఎం కెసిఆర్ తీరు నిరసిస్తూ ఆగస్టు 2న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ సందర్శన

**- నియోజక వర్గానికి వెయ్యి ఇండ్లు ఊసేది**

**- వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలి**

**- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నియోజక వర్గానికి వెయ్యి ఇండ్లు కట్టిస్తానని ఇచ్చిన హామీ కెసిఆర్ మరిచిపోయాడని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మరో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్యతో కలిసి గుజ్జుల మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు సమీకృత డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానని మభ్య పెట్టి కెసిఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలో 5వందలు, చందపల్లిలో 440, హనుమంతునిపేటలో 460, కాల్వ శ్రీరాంపూర్‌లో 260, ఓదెలలో 140, సుల్తానాబాద్‌లో 90 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారని, అందులో ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయో తెల్పాలని డిమాండ్ చేశారు. యేడాదికి వెయ్యి చొప్పున పది వేల ఇళ్లు కట్టిస్తానని మాట ఇచ్చిన కెసిఆర్ మొదటి విడుతలో ఇచ్చిన వెయ్యి ఇళ్లనే పూర్తి చేయలేదని అన్నారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కోటి 75లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కెసిఆర్ తీరును నిరసిస్తూ ఆగస్టు 2న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను సందర్శించనున్నట్లు తెలిపారు. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. డబుల్ బెడ్ రూంల సందర్శన కార్యక్రమానికి లబ్దిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మీస అర్జున్ రావు, కౌశిక హరి, రాంసింగ్, జంగా చక్రధర్ రెడ్డి, పిన్నింటి రాజు, కాసర్ల జనార్దన్ రెడ్డి, పల్లె సదానందం, శిలివేరు ఓదెలు, వెల్లంపల్లి శ్రీనివాస రావు, పల్లె సదానందం, పెంద్యాల కరుణాకర్, పెండ్యాల కుమార్, ఎండి.ఫహీం, ముస్తాల సంతోష్, పుట్ట రవి, మంథెన క్రిష్ణ, మల్లారెడ్డి, కొమిరిశెట్టి రమేష్, మెరుగు రవి, బూతగడ్డ హర్ష తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# వాగు ఉధృతి వల్ల నష్టపోయిన బాధితులను అదుకుంటాం..

**-పంట నష్టాలను అంచనా వేయాలని అధికారులకు ఆదేశం**
**-చెక్ డ్యాంల పై సమీక్ష చేస్తాం**
**-నష్ట నివేధికలను త్వరగతిన పూర్తి చేయాలని ఆగ్రికల్చర్ శాఖ ఆదేశం**
**-కోనరావుపేటలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

కోనరావుపేట,ప్రభాతవార్త

వాగు ఉధృతి వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, పంట నష్టాలను వెంటనే అధికార యంత్రాంగం అంచనా వేయాలని వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల్లోని పంట నష్ట బాధితులను, కాలనీలోకి నీరు వచ్చిన బాధితులను పరామర్శించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, మీకు న్యాయం చేసే విధంగా జిల్లా యంత్రాంగంతో మంత్రి కేటీఆర్‌తో మాట్లాడాతని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలోని ఇండ్లలోకి నీరు రావడంతో మహిళలు ఇబ్బందులకు గురైనట్లు తమన తెలిసిందనీ, వారి సమస్యను పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. రైతులు, ప్రజలు ఆధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందనీ హామీ ఇస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయంలోని గణనీయమైనా మార్పులు తీసుకొచ్చి 24 గంటల కరెంట్ రైతు బంధు, రైతు భీమా, సాగు నీరు అన్నింటిని సమకూర్చి వ్యవసాయాన్ని పండుగా చేసింది, కేవలం మన సీఎం కేసీఆర్ అన్నారు. మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాను అండగా ఉండి, అన్ని సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. ఆయన వెంట ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,సర్పంచ్ కొక్కుల భారతి,ఉపసర్పంచ్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీటితో నష్టపోయిన మెట్‌పల్లి మండలంలో పలు గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలను శుక్రవారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక అంచనా ప్రకారం 1140ఎకరాలలో వరి, 400 ఎకరాలలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు, గుర్తించి నివేదికలో పొందుపరిచి ప్రభుత్వంకు పంపనున్నట్లు తెలిపారు.

## వర్షపు నీరు చేరిన ఇళ్ళను పరిశీలించిన కమీషనర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు కురిసిన తరుణంలో వర్షపు నీరు ఇండ్లల్లో చేరగా పట్టణంలోని 12వ, 20వ వార్డు లను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భ ంగా కమీషనర్ మాట్లాడుతూ ఇళ్ళ మధ్యకు చేరిన వర్షపునీటిని కచ్చ నాళాలు తీయించి నీరు బయటకు పంపనున్నట్లు తెలిపారు. విజ్‌డమ్ పాఠశాల సమీపంలో భారీగా వర్షపు వరద నీరు ప్రవాహిస్తున్న తరుణంలో ప్రజలు అక్కడికి వెళ్ళకుండా బారికేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వరద ఉధృతి ఉన్న ఏరియాలకు వెళ్ళవద్దని , ఇంకా ఎక్కడైనా వర్షపు నీరు అగినచో మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజీబ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టార్పాలిన్ కవర్లు పంపిణీ చేయించిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు స్వలంగా ధ్వంసం అయిన గుడిసెలు, రేకుల ఇంటిపై కప్పడానికి స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి, వారికి కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా పరదాలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాధారపు సాగర్ రావు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పార్ట్‌టైం మహిళ జూనియర్ లెక్చరర్‌ల కోసం జులై 31న డెమో నిర్వహణ

**-జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పార్ట్‌టైం జూనియర్ లెక్చరర్‌ల కోసం జులై 31న డెమో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయం, మల్లాపూర్‌లో ఫిజిక్స్, జనరల్ ఫౌండేషన్ కోర్సు, నంది మేడారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఫిజిక్స్‌లలో పార్ట్‌టైం ప్రాతిపదికన ఆంగ్లంలో బోధించడానికి మహిళా జూనియర్ లెక్చరర్స్‌లు ఆసక్తి గల అభ్యర్థులు జులై 31న ఉదయం 10గంటలకు రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని తెలిపారు. జూనియర్ లెక్చరర్స్, ఫిజిక్స్ కోసం ఎమ్మెస్సీ ఫిజిక్స్, బిఈడి అర్హత కలిగి ఉండాలని, జనరల ఫౌండేషన్ కోర్సు బోధించేందుకు ఎం.ఎ.ఎకనామిక్స్ గానీ, రూరల్ డెవలప్‌మెంట్, బిఈడి అర్హత కలిగి ఉండాలని తెలిపారు.

## మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది సభ్యులు

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో హరితహారంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది సభ్యులు శుక్రవారం మొక్కలు నాటారు. స్థానిక కృష్ణానగర్‌లో డయాబెటిస్ టెస్టింగ్ ప్రోగ్రాంను అనంతరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కంకణాల ముకుంద రెడ్డి, సెక్రటరీ బాలసాని స్వామి గౌడ్, ట్రెజరర్ దేవినేని శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ కాసర్ల సురేందర్ రెడ్డి, జోనల్ చైర్మన్ ఏలేశ్వరం చంద్రమౌళి, సభ్యులు ఊట్ల శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, చింతలపల్లి కిషన్ రావు, వల్లా సురేష్, బూర విద్యా సాగర్, కొమ్మిరెనేని మోహన్ రావు తదితరులున్నారు.

## ఆర్‌పిని పరామర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్‌పి శారద తల్లి మల్లమ్మ శుక్రవారం మృతి చెందగా, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి ఎమ్మెల్యే చందర్ పూలమాలలు వేసి నివాళి అర్పించి, మృతి గల కారణాలను తెలుసుకొని, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు జెవి రాజు తదితరులున్నారు.

## ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి బిసి అసోసియేషన్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఎసిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తుల శ్రీనివాస రావును సింగరేణి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎసిపికి వారు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులుదేవాచారి, కోలా మల్లేశం, క్షత్రోజు మోహన్, శంకర్, దామోదర్, శ్రీధర్, రవి కుమార్, చెరుకు శ్రీను, రసమల్ల కిరణ్ కుమార్, మల్లేష్, వరుణ్, సాయి కుమార్ తదితరులున్నారు.

## ఒంటికాలుపై నిలబడి పంచాయతీ కార్మికుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యలు పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మండల పంచాయతీ కార్మికులు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఒంటికాలుపై నిలబడి నిరసన వ్యక్తంచేశారు. 23 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా నిరసనకు దిగారు. రెక్కాడితే కాని డొక్కాడని పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఉదయం లేచిన నుండి మొదలుకొని గ్రామంలో అన్ని పనులు చేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు

ఎలిగేడు,ప్రభాతవార్త :

భారీ వర్షాల వల్ల నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తల కోసం ధూళికట్ట,సుల్తాన్‌పూర్,వద్మాపూర్,వెంకట్రావుపల్లి గ్రామాల్లో శుక్రవారం మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి నిస్సి క్రిష్టానా, సంపత్‌రెడ్డిలు అన్నారు. గ్రామాల్లో జ్వరంతో బాధపడుతున్న వారు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిలవకుండా దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి,ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌తో పాటు అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందజేయాలి

**-జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**

రామగిరి-ప్రభాతవార్త;



గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పనులు నిలిచిపోయి నిస్సహాయ స్థితిలో ఉండి ఇల్లు గడవక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం నాడు రామగిరి మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న కార్మికుల దగ్గరకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.లేబర్ కార్డు ఉన్న కార్మికులకు సంక్షేమ పథకాల గురించి వివరించారు.స్వామి మాట్లాడుతూ రోజువారి దినసరి కూలీలుగా పనిచేస్తున్న కార్మికులకు తక్షణ సాయం కింద ప్రభుత్వం వెంటనే నిత్యవసర సరుకులను అందించాలని,వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం తీసుకున్న కార్మికులకు తక్షణ సాయం కింద ఐదువేల రూపాయల ఆర్థికసాయం అందించాలని,అదేవిధంగా వలస వచ్చిన కార్మికులకు పునరావాసం ఏర్పాటు చేసి వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించాలన్నారు.కార్మికుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకోని జిల్లాకు ఒక హాస్పిటల్ కట్టించి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.అంతే కాకుండా కార్మికుల పిల్లల చదువు కోసం కార్పోరేట్ విద్య అందించాలని 55 సంవత్సరాలు దాటిన కార్మికునికి ఐదువేల రూపాయల పెన్షన్ విధానం అమలు చేయాలని,కార్మికులకు ఇస్తానన్న లక్ష బైకులను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వారి వెంట నాయకులు ఎస్కే షరీఫ్,వెంగళ రాములు తదితర కార్మికులు ఉన్నారు.

# పట్టణ ప్రణాళికలో మంత్రి కేటిఆర్ వైపల్యం

**- నాలుగు సంవత్సరాలుగా సిరిసిల్ల ప్రజలకు కష్టలు**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న స్థానిక ఎమ్మెల్యే మంత్రి కేటిఆర్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడంలో విపలం అయ్యారని జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ అరోపించారు.శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్ల అధ్యక్షుడు మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రిగా విఫలం అయ్యాడని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలతో అన్ని మున్సిపాలిటిలు వరద భీభత్స వంలో మునిగి పోవడం జరిగింద న్నారు.సిరిసిల్ల మున్సి పల్ పరిధిలోని బోనాల చెరువు తెగిపోవడంలో అధికారుల నిర్లక్ష్యం అని అన్నారు.నాలుగు సంవత్సరాలుగా సిరిసిల్ల పట్టణం వరదలతో పూర్తిగా మునిగిపోతున్న ఎలాంటి చర్యలు మున్సిపల్ అది . కారులు తీసుకోక పోవడంతో భారి నష్టం జరిగిందని అన్నారు.వేములవాడ పట్టణం వరదలతో నీట మునిగి చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు.బావుసాయిపేట మూలవాగులో ఇసుక క్వారి అనుమతి ఇవ్వడంతో ప్రభుత్వ అనుమతులకు మించి త్వవకాలు జరిపిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ప్రమాదం జరుగుతుందని బుల్‌డోజర్‌తో ప్రజలను నాలుగు సంవత్సరాలు ఇలాంటి సమస్యలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.సిరిసిల్ల జిల్లలో వరదలతో గ్రామలు,పట్టణాలు మునిగిన మంత్రి కేటిఆర్ ఎందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం లేదని కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రశ్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మహేందర్ రెడ్డి, కాముని వనిత, సూర దేవరాజ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

కమాన్‌పూర్-ప్రభాతవార్త;



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దాటికి గ్రామాలు సైతం పూర్తిగా మునిగి పోతున్నాయి. మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో పలు కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలిం చారు.ఈ సంధర్భంగా కమాన్‌పూర్ మండల ప్రత్యేక అధికారి రావుఫ్ ఖాన్ ఎన్టిపిసి లో నిర్మించిన వృత్తి శిక్షణ కేంద్రంలోని 30 మంది బాధితులను కలిసి వారికి సంబంధించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయ్‌కుమార్,మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి,వైద్యులు సాహితి,సర్పంచ్ కొండ వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి ఆనందచారి పాల్గొన్నారు.

## మోడీ హయాంలో దళితులకు రక్షణ కరువయ్యింది

పాలకుర్తి, ప్రభాతవార్త.



దేశ వ్యాప్తంగా దళితులు, గిరిజనులపైన దాడులు, అవమానాలు, అరాచకాలు, అత్యాచారాలు పెరిగిపో యాయని మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి జాతీ య ప్రధాన కార్యదర్శి కోండ్ర శంకర్ మాదిగ ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం, అత్యాచారం చేయడం మోడీ ప్రభుత్వంలో మాయని మచ్చని అన్నారు. నరేంద్ర మోడీ దేశంలో ఇంత దారుణ సంఘటన జరిగిన మౌనంగా ఉండటం పట్ల కోండ్ర శంకర్ తప్పుపట్టారు. మణిపూర్ సంఘటనలో బాధ్యులైన అందరిని అరెస్ట్ చేసి, చట్టప్రకారంగా శిక్షించాలని కోండ్ర శంకర్ మాదిగ డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చన్నకు సన్మానం

రామగిరి-ప్రభాతవార్త



నాడు రామయ్యపల్లె గ్రామానికి ఏకగ్రీవంగా సర్పంచ్ అయి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిర్మల్ పురస్కార్ అవార్డు ను సాధించి అంచలంచెలుగా ఎదిగి వ్యాపారవేత్తగా కరీంనగర్ పట్టణంలో స్థిరపడ్డారు.ఈ క్రమంలో రైతుల భాధలను కష్టాలను,చేసిన అప్పులను తీర్చలేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేటి సమాజానికి అద్దం పట్టేలా యూట్యూబ్ ఛానల్ ద్వారా లఘు చిత్రాన్ని తానే స్వయంగా రైతు వేషంలో నటిస్తూ అద్భుతమైన షార్ట్ ఫిలింలో అందించారు.అందుకుగాను సర్ ఇండియా రైసింగ్ ఫౌండేషన్ వారు గుర్తించి బుచ్చన్న పటేల్ కు రైతు సంఘం తరపున ఉత్తమ షార్ట్ ఫిలిం కాంటెస్ట్ లో రెండవ బహుమతిని అందించారు.నవ సమాజ నిర్మాణ కోసం ఈ ఫౌండేషన్ స్థాపించినట్లు ఫౌండేషన్ అద్యక్షులు తమ్మెర మొహన్ పెర్కొన్నారు.ఇటీవల జరిగిన ఓ సన్మాన వేడుకలో బుచ్చన్న పటేల్ ను సగౌరంగా ఆహ్వానించి రైతుల సమస్యలను అద్దం పట్టేలా చూపించినందుకు వారికి సన్మానం చేసి మెమొంటో,సర్టిఫికేట్ ను పారితోషకాన్ని అందించారు.తమ గ్రామం నుండి సర్పంచ్ గా సేవలందించి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తీర్చి దిద్దిన బుచ్చయ్య పటేల్ కు ఇలాంటి అరుదైన గౌరవం దక్కినందుకు గాను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.్నరు.

## ఆర్డీవోగా ప్రమోషన్ పొందిన గొల్లపల్లి తహశీల్దార్ మధుకర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల తహశీల్దార్ మధుకర్‌కు ఆర్డీవో ప్రమోషన్ వచ్చినందుకు పలువురు మండల నాయకులు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మం డల బిసి సెల్ అధ్యక్షులు బల భక్తుల కిషన్,చందోళి సర్పంచ్ అలిశెట్టి రవీంధర్,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,రాజేంధర్,అంకం భూమయ్య, వీరస్వామి,రాజాంగి సత్తన్న పాల్గొన్నారు.




## ఎస్సీ కాలనీవాసులకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



ఎస్సీ కాలనీ వాసులకు వెంటనే డబుల్ బెడ్ రూం కట్టి ఇవ్వాలని కరీంనగర్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు వరదతో ఇబ్బందులు పడడంతో వారిని పరామర్శించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తుల ఉమ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో ఈ కాలనీ వాసులకు వరద ముంపు తప్పడం లేదన్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న ముసురుతో కాలనీలోకి మూలవాగు వరద నీరు వచ్చి చేరడంతో తెల్లవార్లు చిన్నపిల్లలు, మహిళలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. వీరి సమస్యలు తెలిసిన అధికారులు, పాలకులు సైతం ఇటు వైపు కన్నెత్తి చూడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలోనే గుర్తుకు వచ్చే కాలనీ వాసులు, సమస్యలుంటే మాత్రం వారి వద్దకు మాత్రం ఎవ్వరూ రాకపోవడం సరికాదన్నారు. ఈ కాలనీని ఇక్కడి నుంచి తరలించి సురక్షిత ప్రాంతంలో డబుల్ బెడ్ రూం ఇల్లు ప్రభుత్వమే వెంటనే కట్టించాలన్నారు. ఈ కాలనీ వాసుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బీజేపీ పార్టీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. ఆమె వెంట మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పల్లం అన్నపూర్ణ, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలి

**-డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

కోనరావుపేట,ప్రభాతవార్త



వరద బాధితులను వెంటనే ప్రభుత్వం అదుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసా యిపేట గ్రామాల్లో వరదలతో నష్టపోయిన పంట పొలాలను, కాలనీవాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సారి వరదలో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తామని ప్రకటనలు చేయడం, కొద్ది రోజులకే మాట తప్పడం ఈ ప్రభుత్వానికి అలవాటు అయిపోయిందన్నారు. గత యేడాది వరదలతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం ఇప్పటి వరకు నష్టపరిహారం అందించలేదన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన చేసి, బాధిత రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీ వాసులు మూలవాగు వరదతో ఇండ్లలోకి నీరు రావడంతో తెల్లవార్లు ఇబ్బందులు పడ్డారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే సురక్షిత ప్రాంతంలో ఇండ్లు కట్టించి ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కూలిన ఇండ్లకు వెంటనే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు పరిహారం అందించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐగా అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలపై పోలీసుల డేగా కన్ను

**- జూలై 28నుండి, ఆగష్టు 3వరకు తెలంగాణతో పాటు ఎవోబిలో వారోత్సవాలకు ఏర్పాట్లు..?**


**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత పీడిత, ప్రజా ఉద్యమాలు నడిపిన చారుమజుందార్ వర్ధంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రతియేటా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లు జూలై 28వ తేది నుండి ఆగష్టు3వ తేది వరకు ప్రజా ఉద్యమంలో ప్రాణాలు వదిలిన అమరవీరులను స్మరిస్తూ, అటు ఎవోబి దండకారణ్యం, తెలంగాణ ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, చర్ల, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టులు ప్రతియేటా సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. చారు మజుందార్ 28జూలై 1972వ సంవత్సరం కలకత్తాలో మృతి చెందినట్లు మావోయిస్టు పార్టీ పేర్కొంటుంది. గత 50 సంవత్సరాలుగా ఆనాడు నక్సల్‌బరి ఉద్యమాన్ని నడిపిన చారుమజుందర్ వర్ధంతి అమరవీరుల సంస్మరణంగా మావోయిస్టులు పాటిస్తున్నారు. గడిచిన 40సంవత్సరాలలో ఉమ్మడి ఆంధ్రప్రధేశ్ రాష్ట్రంలో అప్పటి పీపుల్స్‌వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను తెలంగాణ ప్రాంతంలోని మైదాన ప్రాంతాలలో సైతం ఒకప్పుడు వారోత్సవాలు నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించేవారు. మావోయిస్టు పార్టీపై కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపి మారోమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు శ్రీకారం చుట్టి అన్ని వర్గాల ప్రజలను సామాజికంగా తీర్చిదిద్దుతున్నారు. అయినప్పటికి మైదాన ప్రాంతాలలో మావోయిస్టు ప్రాబలం తగ్గినప్పటికి దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకుంటూ ఉద్యమానికి ఊపిరిపోస్తుంది. అమరవీరుల వారోత్సవాల సందర ్భంగా మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ, నల్ల ఆదిరెడ్డి, శీలం నరేష్, మురళి, కటకం సుదర్శన్, కడారి రాములు, బుర్ర చిన్నన్న, సందెవేణి రాజమౌళి అలాయాస్ ప్రసాద్, అరవురం కొమురయ్య అలియాస్ ఆర్‌కె, న్యాలకొండ రజిత అలియాస్ పద్మక్క, పల్లె కనకయ్య, పులి అంజయ్య, మాసాని రవీందర్, భూపతితో పాటు ఉద్యమంలో మరెందరో అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ స్థూపాలు



ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తుంటారు. వారోత్సవాల సందర్భంగా ఇప్పటికే వారం రోజులుగా చర్ల, ఛత్తీస్‌ఘడ్, ఎవోబి ఎజెన్సీ ప్రాంతాలలో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు వారోత్సవాలపై డేగా కన్నువేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, అందులో భాగంగానే వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తుంది. వారంతపు సంతలో పోలీసులు గట్టి నిఘా పెట్టినట్లు తెలుస్తుంది. విశాఖ ప్రాంతంలోని జికె వీధి, చింతపల్లి మండలాలలో ఇప్పటికే స్పెషల్ పార్టీ బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలుస్తుంది.

**బంధుమిత్రుల కమిటీలపై పోలీసుల నిఘా..** తెలంగాణ ప్రాంతంలో అప్పటి పీపుల్స్‌వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీలో పనిచేసి పోలీసు కాల్పుల్లో అమరులైన నక్సల్స్ కుటుంబాలపై పోలీసులు డేగా కన్ను వేసి నిఘా కమిటీలను పెట్టినట్లు తెలుస్తుంది. నక్సలైట్లలో మృతి చెందిన కుటుంబాలు, బంధుమిత్రుల కమిటీలో భాగస్వాములు అయి ఉన్నారని, ఎక్కడైన వారోత్సవాలు జరిగితే దూర ప్రాంతాలకు బాధిత కుటుంబాలు వారోత్సవాలపై పాల్గొనడానికి వెళ్లేవారిపై పోలీసులు నిఘా నేత్రాలతో పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రతియేటా మావోయిస్టుల వారోత్సవాలు గత 10సంవత్సరాలుగా దండకారణ్య ప్రాంతాలకే పరిమితమైందని చెప్పవచ్చు.

# జల దిగ్భంధనంలో మంథని






**మొదటి పేజి తురువాయి..**

మంథని పట్టణానికి ఆనుకుని ఉన్న బొక్కలవాగులో నీటి ప్రవాహం నిలచిపోవటంతో దాని ప్రభావంతో మంథని పట్టణంలోని లైన్‌గడ్డ, పాతపె ట్రోల్‌బంక్, పోచమ్మదేవాలయం, మాతాశిశు ఆసుపత్రి, గంగాపురి, బోయినిపేట తదితర ప్రాంతాలకు బొక్కలవాగు బ్యాక్‌వాటర్ పెరగటంతో గత అనుభవాలలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తమైయ్యారు. ఆస్థినష్టం, ప్రాణనష్టం జరుగకుండా జగ్రత్తపడ్డారు. గోదావరినది బ్యాక్‌వాటర్ మూలంగా మండలంలో వేలాదిఎకరాల్లో పంటలు పూరి ్తగా నీటిలో మునిగిపోయాయి. ఒక పక్కగోదావరి నది తన ఉగ్రరూపం చూపెడుతుంటే మరో పక్క మానేరునది తన ప్రతాపాన్ని చూపెడుతుంది. మానేరు నది పరివాహక గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్నఓదాల, నాగెపల్లి, సోమన్‌పల్లి, వెంకటాపూర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలకు మానేరు నీరు చొచ్చుకరావటంతో ఆయా గ్రామాల వారు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. మానేరు నది ప్రభావంతో నాగెపల్లి గ్రామంలో సగానికి పైగా ఇండ్లు నీళ్లలో మునిగి పోవటంతో ఆ గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. నాగెపల్లి గ్రామంలోని మానేరు నీరు వస్తుందనే సమాచారంతో మంథని ఎంపిడివో రమేష్ తన సిబ్బందితో హుటాహుటిన గ్రామానికి వెళ్లి ముంపునకు గురయ్యే 15 ఇండ్లవారిని పునరావాస కేంద్రానికి తరలించారు. మంథని మండలంలో గోదావరినది, మానేరు నది విలయతాండవం చేస్తుండటంతో దాని ప్రభావంతో ఇబ్బందులకు గురయ్యేవారికి అదేవిధంగా ముంపు గ్రామాల వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఏలాంటి ప్రాణనష్టం జరుగకుండా మంథని సిఐ సతీష్, తాహసీల్దార్ గిరి, ఎంపిడివో రమేష్, ఆర్ఐ రాజిరెడ్డితో పాటు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ భాదితులకు ధైరం చెపుతున్నారు. ఇదిలా ఉండగా గతసంవత్సరం గోదావరి వరదల మూలంగా మంథని పట్టణంలో వ్యాపారస్థులు కోలుకోలేని విధంగా నష్టపోవటంతో ప్రస్తుతం అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తుగా సమాచారం ఇస్తు అప్రమత్తం చేయటంతో ముంపుకు గురైయ్యే ప్రాంతాల వారు వ్యాపారస్థులు తమ సామాగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించారు.

# స్వశక్తి మహిళా సంఘాలు మహిళల సాధికారతకు కృషి చేస్తాయి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి స్వశకిత మహిళా పొదుపు సంఘాలు ఎంతగానో సహకరిస్తాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారంస్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీని ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో స్వశక్తి సంఘం మహిళలు రుణాలు తీసుకుంటూ తిరిగి చెల్లించే విధంగా ఉండేవారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఉపాధి, అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా సహాయ, సహాకారాలు అందిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్



నడిపల్లి అభిషేక్ రావు, మెప్మా బాధ్యులు రజనీ, అధికారులు శ్రీనివాస్, సురేందర్ తదితరులున్నారు.

# నీట మునిగిన పంటలను సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలి

**- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**- జిల్లలపల్లి, ఖమ్మంపల్లిలో నష్టపోయిన పంటల పరిశీలన**




**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో మానేరు ఉధృతితో నీట మునిగిన పంటలపై సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్తారం మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన జిల్లలపల్లి, ఖమ్మంపల్లిలో నష్టపోయిన పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లి-తాడిచర్ల మానేరు బ్రిడ్జీపై నుంచి మానేరు ఉధృతిని ఆయన పరిశీలించారు. మానేరు ఉధృతికి నష్టపోయిన పంటలను, విరిగిపోయిన విద్యుత్ పోల్స్‌ను, కొట్టుకుపోయిన రోడ్ల ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్లు వేసిన వెంటనే భారీ వర్షాలు కురవడంతో మానేరులో ఉధృతి పెరిగి రైతులు పంట నష్టపోయారని, రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పైపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేవిధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీఓకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫోన్ మాట్లాడారు. వెంటనే సర్వే చేసి పంట నష్టం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మాజీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మాజీ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, బగ్గని మొగిలి, కొలిపాక శంకర్, బగ్గని శ్రీనివాస్, ఇటిక్యాల రమేష్, మంథని కుమారస్వామి, జంబోజు రాఘవచారి, గడ్డం రాజేశం, దాసరి చంద్రమౌళి గౌడ్, అనవేన భీమయ్య తదితరులున్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**- మల్లాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జువ్వాడి సోదరులు**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని రాఘవపేట్, సిర్పూర్, గొర్రెపల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు శుక్రవారం పరామర్శించారు. రాఘవపేట్ గ్రామానికి చెందిన రవి అనే రైతు రెండు ఎకరాల నాలుగు గుంటల వరి పంట వేస్తే అకాల వర్షాల వలన పూర్తిగా నష్టపోయారాని పొలం మొత్తం ఇసుక బీటలు వేసిందని తెలిపారు. అనంతరం మల్లాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర ఉన్న గల దేవికుంట తెగిపోయి విద్యార్థులు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నారాని తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. ఇంతకుముందు కూడా దేవి కుంట తెగిపోయి విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారాని గుర్తుకు చేశారు. దేవి కుంట దగ్గర బ్రిడ్జి పనుల దగ్గర బ్రిడ్జి పనుల కోసం శిలాఫలకం వేసి ఏదో తూతూ మంత్రంగా పనులు పూర్తి చేశారాని తెలిపారు. అనంతరం మల్లాపూర్ మండల కేంద్రంలో వర్షాల వలన దెబ్బతిన్న పెద్ద చెరువు, బైపాస్‌రోడ్డును పరిశీలించారు. అలాగే అకాలవర్షాల వల్ల దెబ్బతిన్న గడ్డం లక్ష్మారెడ్డి, కోతూరి పోచన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం గొర్రెపల్లిలో రోడ్లు, నూతనంగా నిర్మించిన పాఠశాల గోడ పడిపోవడంతో వాటిని, నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈమేరకు జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కురిసిన ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఎకరాలకు పదివేలు అందజేస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ ప్రభుత్వం ఒక్కరంటే ఒక్క రైతుకు కూడా అందజేయలేదన్నారు. ఇటీవలె 15రోజుల క్రితం నిర్మించినటువంటి గొర్రెపల్లి గ్రామ హై స్కూల్ ప్రహారీగోడ నేలమట్టం అయిందని ప్రజలను ఇబ్బందులకు గురి చేసూ ్త కాంట్రక్టార్ల దగ్గర కమీషన్ తీసుకుని పనిచేయించుకుంటే ఇలాంటి ఫలితాలు వస్తాయని దీని వలన ఖజానా నిడుతుందని కానీ ప్రజలు చాలా కష్టాలు ఎదుర్కొంటారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మర్రిపెల్లి సత్తమ్మ మల్లయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, సుంకెటి నారాయణరెడ్డి, ఎలాల శ్రీనివాస్‌రెడ్డి, నల్ల బాపు రెడ్డి, సిర్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్‌రెడ్డి, నూతిపెల్లి రాజరాం, లక్ష్మారెడ్డి, రాజు, తోటసంతోష్, రాజు పాల్గొన్నారు.



# కల్వల ప్రాజెక్టు పునఃనిర్మిస్తాం : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

**కరీంనగర్ ప్రభాతవార్త:** శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు నీటి కోతకు గురై భారీగా నీరు ప్రవహిస్తుండడంతో త్వరలోనే ప్రాజెక్ట్ రీడిజైన్ చేసి, మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్ట్ అధిక నీటితో కోతకు గురవడంతో జిల్లా కలెక్టర్, సిపి, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారలు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి మాట్లాడుతూ.. గురువారం నాటి నుండి కల్వల ప్రాజెక్టును కాపాడే దిశగా ఇసుక బస్తాలను వేయడం జరిగిందని, 2245 క్యూసెక్‌ల నీటి సామర్థ్యం గల కల్వల ప్రాజెక్టులోకి 422 కిలోమీటర్లు క్యాచ్మెంట్ ఏరియాతో శంకరపట్నం, సైదాపూర్‌లతో పాటు కొంతమేర హుస్నాబాద్ నుడి కూడా నీరు వస్తుంటుందని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 2030 ఎకరాల ఆయకట్టుకు సాగు నీటిని అందించడం జరుగుతుందని వివరించారు. భారీ వర్షాలు కురవడం, సామర్థ్యానికి మించి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడంతో డ్యామెజ్ జరిగిందని, జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం తరుపున మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, శాసనసభ్యులతో సీఎం నీటి ప్రవాహం తగ్గిన వెంటనే ప్రాజెక్టు రీడైజైన్ చేసి కొత్త ప్రాజెక్టును నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులను ఆదుకునే దిశగా ఎంతఖర్చైన వెనకాడేది లేదని, అతిత్వరగా ప్రాజెక్టు పునఃనిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని



తెలిపారు. నీటి ప్రవహం ఏ గ్రామంలో ప్రవహిస్తుందో వారెవరు అధైర్యపడోద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, హుజురాబాద్ ఆర్డిఓ హరిసింగ్, ఎసిపి జీవన్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ఖాజాబషీరోద్దిన్, శంకరపట్నం జడ్పిటిసి, లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కల్వల సర్పంచ్ దాసారపు భద్రయ్య, ఎస్సారెస్పి డిఈ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్టును మహర్ధశకు తీసుకొస్తా

**- విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరటప్నం మండలంలో గండిపడిన కల్వల ప్రాజెక్టును మహర్ధశకు తీసుకొస్తానని, రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ గోపి, పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు తో కలిసి గండి పడిన ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పది రోజుల నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కల్వల ప్రాజెక్టులో నీటి నిల్వ ఎక్కువ ఉధృతి పెరగడంతో మత్తడి సమీపంలో గండి పడి నీరు దిగువకు వెళ్తుతుందని, ప్రాజెక్టు నీటి సామర్ధ్యం 2వేల క్యూసెక్కులకు పైన ఉందని, నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో గండిపడగా నీరు దిగువకు వెళ్తుతుందన్నారు. ఆయకట్టు కింద ఉన్న రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని, కల్వల ప్రాజెక్టు గండి విషయం సిఎం దృష్టికి,



మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ల దృష్టికి తీసుకెళ్ళి తొందరల్లో మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇచ్చారు. అతి తొందరలో కల్వల ప్రాజెక్టు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కల్వల సర్పంచ్ దాసారపు భద్రయ్య, జిల్లా కలెక్టర్ గోపి, సిపి సుబ్బారాయుడు, ట్రైని ఐఏఎస్ లెనిన్ వక్తల్ తోప్పో, శంకరపట్నం జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డివో హరిసింగ్, శంకరపట్నం తహశీల్ధార్ గూడూరి శ్రీనివాస్ రావు, వీణవంక తహశీల్ధార్ రాజయ్య, శంకరపట్నం ఎంపిడివో ఖాజా బషీరుద్ధీన్, హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, రూరల్ సిఐ సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డి, వీణవంక ఎస్ఐ ఆసీఫ్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, వీణవంక సర్పంచ్ నీల కుమార్, కల్వల మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, వీణవంక ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, శంకరపట్నం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, వీణవంక మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- పట్టణ గ్రామాల్లో పారిశుద్ధ్యం క్లోరినేషన్ స్ప్రింగ్ చేపట్టాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో వర్షాలు తగ్గు ముఖం పట్టిన నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం,స్ప్రేయింగ్,త్రాగునీరు క్లోరినేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శుక్రవారం రోజున సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏం శాంతి కుమారి జిల్లా కలెక్టర్‌లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం,జిల్లా అదికారులతో కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వర్షాలు కురియడం



ఆగిపోయినందున శానిటేషన్,క్లోరినేషన్,మెడికల్ క్యాంపులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంటింటికి ఆశాలు వెళ్లి ఇళ్లల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా గృహ యజమానులకు తెలియజేయాలని అన్నారు.మురికి కాల్వల్లోని చెత్తను,నీటి నిల్వలను తొలగించడం,త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని అన్నారు.వ్యాధులు ప్రభలకుండా స్ప్రేయింగ్ కార్యక్రమాలు,నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి,మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు.గ్రామాలు,పట్టణాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని,డ్రైడే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అన్నారు.అంటువ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, డెంగ్యూ, మలేరియా, వ్యాధులు ప్రబలకుండా రసాయనాలు పిచికారి చేయాలని అన్నారు. శానిటేషన్ కార్యక్రమాలను అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థలు, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలు, పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై ఉన్న చెత్తను తొలగించాలని,వర్షం నీరు నిల్వకుండా శుభ్రపరచాలని తెలిపారు.చెరువుల డాటా బేస్ తయారు



చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు.ఇప్పటి వరకు 27 మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగి,అవసరమైన వారికి మందులు,వైద్య సేవలు అందించామని తెలిపారు.ఇటీవల జిల్లాలో కురిసన వర్షాల వలన ప్రాణ నష్టం,పశు నష్టం వాటిల్ల లేదని తెలిపారు.భారీ వర్షాల వలన ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు ఒక ఇళ్లు పూర్తిగా,197 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని,8824 మంది రైతులకు చెందిన 11.559 ఎకరాలలో పంట నష్టం,89.11 ఎకరాల ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు.39 పంచాయతీ,29 రోడ్లు భవనాల శాఖల రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.995 చెరువులలోని నీరు మత్తడి పొంగాయని తెలిపారు.వర్షాల వలన 554 విద్యుత్ పోల్స్ దెబ్బతినగా ఇప్పటి వరకు 30 పోల్స్ సరిచేయడం జరిగాయని,26 ట్రాన్స్‌ఫార్మర్‌లకు నష్టం వాటిల్లిందని తెలిపారు.జిల్లాలో 9 సహాయ పునరావాస కేంద్రాల్లో 853 మందికి ఆశ్రయం కల్పించి భోజనం,వసతి సౌకర్యాలు కల్పించి,చద్దర్లు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మీ అనుభవ పాఠాలు మరెందరికో స్పూర్తి కావాలి

**- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఉపాధి - కలెక్టర్ అనురాగ్‌జయంతి**



**వేములవాడరూరల్, ప్రభాతవార్త:** మీ అనుభవ పాఠాలు మరెందరికో స్పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సాయంత్రం సంకెపల్లి, రుద్రవరం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం(పిఎంఎఫ్‌ఎంఈ) కింద లబ్ధిదారులు నెలకొల్పి విజయవంతంగా నిర్వహిస్తున్న యూనిట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొదట సంకెపల్లి పి.రాజమణి నెలకొల్పిన ఆయిల్ మిల్‌ను పరిశీలించారు. ఆ వెంటనే రుద్రవరంలో గుండెల్లి లత నెలకొల్పిన ఫ్లోర్ మిల్‌ను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. యూనిట్ ఎట్లా నడుస్తుంది, యూనిట్ స్థాపనతో ప్రతినెలా ఎంత ఆదాయం వస్తుంది అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ స్థాపన లాభదాయకంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు ఎక్కువ ఉన్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెఇంగ్ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి ఆధునికతను జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లడానికి సంకల్పించినట్లు తెలిపారు. యువత ఫుడ్ ప్రాసెసింగ్‌లో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని కోరారు. ఒక్కో గ్రామంలో కనీసం 2 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉండాలన్నది తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ స్కీం కింద గరిష్టంగా 10 లక్షలతో వ్యక్తిగత యూనిట్ల స్థాపనకు ముందుకు వచ్చే వరకు 35 శాతం రాయితీ, స్వయం సహాయక సంఘాలు, సొసైటీ గరిష్టంగా 10 కోట్లతో ఫుడ్ ప్రాసిసెంగ్ యూనిట్లు స్థాపించవచ్చన్నారు. గ్రూపులుగా యూనిట్లు స్థాపిస్తే 30 శాతం వరకు రాయితీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో పిఎంఎఫ్‌ఎంఈ పై నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు మిమ్మల్ని పిలుస్తామని వచ్చి అనుభవ పాఠాలు, విజయ గాథలు ప్రజలతో పంచుకోవాలని తద్వారా మరింత మందికి ఈ స్కీం కింద యూనిట్లును స్థాపించేందుకు ముందకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో గౌతంరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డికి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అత్యుత్తమ డైరెక్టర్ అవార్డు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో ప్రముఖ సంస్థ అయిన హిమాక్షర రాష్ట్రీయ సాహిత్య పరిషత్ వారు నిర్వహించిన 15వ అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ ఇషార్ గుణేష్ అధక్షులు, డాక్టర్ వర్ష ప్రధాన కార్యదర్శి, ఇతర ప్రతినిధుల చేతులమీదుగా డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం అత్యుత్తమ డైరెక్టర్ అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డార్జిలింగ్ నుండి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో కృషికి గుర్తింపుగా ఈ అవార్డును పొందడం చాలా గర్వించదగ్గ విషయమని, ఈ విజయ పరంపరను కొనసాగించడానికై అహర్నిషలు కృషి చేస్తూ విద్యార్థుల అభివృద్ధే లక్షంగా శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు, వెన్నంటూంటూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నామని వారు చెప్పారు. డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి అవార్డు రావడం పట్ల వివిధ విద్యాసంస్థల యజమాన్యాలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో మరిన్ని అత్యుత్తమ అవార్డులను కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో చరిత్రను తిరగరాయాలని చెప్పారు.



# ముల్లె సదురుకున్నం.. వెళ్తిపోతా ఉన్నం..

## 85మంది ప్రాణాలను కాపాడిన వావిలాల గ్రామస్తులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పుట్టకుటికోసం.. ఏ తల్లి కన్నబిడ్డలో.. ఊరుకానీ ఊరు.. రాష్ట్రం కానీ, పొరుగు రాష్ట్రానికి వచ్చి, కాంట్రాక్టర్ వద్ద రోజు వారి కూలీ పనులు, మూడు మాసాలుగా చేస్తూ, నిన్న, మొన్నటి వరకు మానేరు వాగులో మంచినీటి కోసం అలమటించిన ఆ బీహారి, జార్ఖండ్ కార్మికులు ఒక్కసారి అర్ధరాత్రి వరదనీరు చుట్టుముట్టడంతో ఉన్న ఊరు.. కన్న తల్లిదం డ్రులు గుర్తుకు వచ్చారు. ఆ పక్క గ్రామంలో ఉన్న ఊరి ప్రజలు 85మందిని తాళ్లు కట్టి వరద నీటి నుండి కాపాడిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామ శివారులో గురువారం సాయంత్రం జరిగింది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే వావిలాల గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలో మానేరు వాగులో భారత విద్యుత్ రంగ సంస్థ రామగుండం నుండి కర్నూల్ వరకు విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక టవర్‌లైన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ లైన్ కాంట్రాక్టర్ కేరళ రాష్ట్రానికి చెందిన కెఈసి సంస్థ వ్యక్తి వద్ద బీహార్‌కు చెందిన 45మంది కూలీలు, జార్ఖండ్‌కు చెందిన 40మంది కూలీలు గత మూడు మాసాలుగా టవర్ నిర్మాణంలో కూలీలుగా పనిచేస్తున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంలో సైతం ఈ కార్మికులు పనిచేసారు. బుధవారం రాత్రి భోజనం చేసి నిద్రపోయాక అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా వరద నీరు చుట్టుముట్టడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం గడిపామని, ఆ గ్రూప్‌లోని రహ్మతుల్లై, దొరై, రతన్‌సింగ్‌లు ఆవేదనతో వెల్లడించారు. వావిలాల గ్రామానికి చెందిన నల్లగొండ శ్రీనివాస్ అనే వ్యక్తి గ్రామ ఎంపిటిసి మల్లేశంతో గురువారం పొద్దుపోయాక మన గ్రామ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద బీహార్, జార్ఖండ్ కార్మికులు పనిచేస్తున్నారని, వరద నీటిలో చిక్కుకుపోయారని తెలపడంతో ఎంపిటిసి మల్లేశం, జమ్మికుంట సిఐ రమేష్, తహసిల్దార్ రాజేశ్వరికి సమాచారం అందించారు. ఆ వెంటనే సుమారు 50మంది గ్రామస్తులు సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు వెళ్లే సరికి అరకిలోమీటర్ పొడవున వరద పొట్టేత్తడంతో ధైర్యం చేసిన నలుగురు గ్రామస్తులు పెద్ద పెద్ద తాళ్లు పట్టుకుని కార్మికులు చిక్కుకున్న ప్రాంతానికి వెళ్లి ఆ తాడు అక్కడ ఉన్న వాహానానికి కట్టి ఈ చివరకు వాగు ఒడ్డున ఉన్న తాటి చెట్టుకు తాడు కట్టి వారిని ఒక్కక్కరిగా తాడు సహకారంతో మూటముల్లె సర్దుకుని గంటసేపు సమయంలో ఒడ్డుకు తీసుకువచ్చినట్లు బీహార్ కార్మికుడు దొరై తెలిపాడు. బతికి బట్టకట్టామని, మా ఊరికి వెళ్లిపోతామని విలాపిస్తూ తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎసిపి జీవన్‌రెడ్డి, ఆర్డివో హరిసింగ్, తహసిల్దార్ రాజేశ్వరి, సిఐ రమేష్, గ్రామస్తులు కార్మికులు ప్రాణాలతో బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. వావిలాల ప్రభుత్వ పాఠశాలలో వారికి పునరవసం కల్పించారు.

### మమ్మల్ని కాపాడిన గ్రామస్తులకు పాదాభివందనాలు.. దొరై

మేము ఉపాధి కోసం సుదూర ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి కాంట్రాక్టర్ దగ్గర కూలీ పనులు చేస్తున్నామని, ఒక్కసారిగా కురిసిన వర్షాలకు గ్రామస్తులు రాకపోతే వరద నీటిలో మా ప్రాణాలు పోయేవని, మా ప్రాణాలను కాపాడిన వావిలాల గ్రామస్తులు, అధికారులు మాకు పునర్జనను ఇచ్చిన తల్లిదండ్రులుగా భావిస్తున్నామని బీహార్‌కు చెందిన దొరై వావిలాల గ్రామస్తులకు, అధికారులకు చేతులెత్తి దండంపెట్టారు. వరదనీటిలో చిక్కుకున్న వారిని గురువారం పొద్దుపోయాక కాపాడిన ఎసిపి



జీవన్‌రెడ్డి, ఆర్డివో హరిసింగ్, తహసిల్దార్ రాజేశ్వరి, సిఐ రమేష్‌లను ఈ ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు. కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసారు.

### హుజురాబాద్ ప్రాంతంలో 18వేల మంది పైచిలుకు కార్మికులు..

పారిశ్రామిక ప్రాంతమైన జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో రైస్‌మిల్లులు, కాటన్ జిన్నింగ్ మిల్లులు, ప్రెస్సింగ్ మిల్లులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల గోదాంలు, అనేక ఇతర వ్యాపార కేంద్రాలు ఉండడంతో గత 10సంవత్సరాలుగా బీహార్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించేవారు సుమారు 18వేల మందికి పైచిలుకు హుజురాబాద్ డివిజన్‌లలో వివిధ రంగాలలో కార్మికులుగా పనిచేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రిషన్, సీలింగ్, కలరింగ్‌తో పాటు ఐదువేల మంది పై చిలుకు ఇతర ప్రాంతాల కార్మికులు, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో సంవత్సరానికి నాలుగు మాసాలు ఖరీఫ్, రబీ సీజన్‌లలో వేలాది ఎకరాలలో వరినాట్లు వేస్తున్నారు. ఇతర రంగాలలో వాచ్‌మెన్లుగా, మిల్లు కార్మికులుగా, హోటళ్లు, బార్లు, సూపర్‌మార్కెట్‌లలో ఇతర రాష్ట్రాలకు చెందిన వీరు అనేక రంగాలలో కూలీలుగా చేస్తున్నారు. వీరు కష్టించి నైపుణ్యతతో పనిచేసేవారు కావడంతో ఈ ప్రాంతానికి చెందిన వారు వీరి సేవలను వినియోగించుకుంటున్నారు.

## పునరావాస బాధితుల కొరకు వావిలాలలో ప్రత్యేక వైద్య శిబిరం

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో గల వలస కూలీల కొరకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా వైద్య సిబ్బందితో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సుమారు 81 మంది వలస కూలీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడంతో పాటు వారికి వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద అవగాహన నిర్వహించారు. డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించడంతో పాటు వరల్డ్ హెపటైటిస్ డే (28 జూలై) సందర్భంగా హెపటైటిస్ (కాలేయ వ్యాధి) మీద అవగాహన కల్పించడం ముఖ్యంగా హెపటైటిస్ బారిన పడకుండా చిన్న చిన్న జాగ్రత్తలు అంటే ఆల్కహాల్ తాగకుండా ఉండడం జంక్ ఫుడ్ కొవ్వు పదార్ధాలకు దూరంగా ఉండడం, పండ్లు, పోషకాలు ఉండే గింజలు పప్పులు తినడం శారీరక వ్యాయామం చేయడం వల్ల హెపటైటిస్ బారిన పడకుండా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత, ఎంపిటిసి మర్రి మల్లేశం, ఎంపివో సతీష్ రావు, శంకర్ రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, పబ్బు రవీందర్, హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్‌వైజర్స్ స్వరూప, సదానందం, ఆరోగ్యశాఖ సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చేయూత అందించిన మంద రాజేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో గురు వారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలైన 22వ వార్డులోకి వరద నీరు చేరడంతో ఆ కాలనీలోని సుమారు 30 కుటుంబాలకు 22వ టిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు మంద రాజేష్ బియ్యం అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురువారం కురిసిన భారీ వర్షానికి 22వ వార్డు నీట మునిగి వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సమయంలో తన వంతు సహాయంగా 3 కుటుంబాలకు పది కిలోల చొప్పున బియ్యాన్ని అందించి అదుకున్నానని అకాల వర్షంతో అతలాకుతలమైన కాలనీవాసులకు కాస్త తోడ్పాటు అందించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వంశీ, కనకం రత్నాకర్, వడ్లూరి సంపత్, గుల్లి దామోదర్, రామగిరి అజయ్, ఎర్ర వెంకటేష్, కనకం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడిన విద్యుత్ వైర్లను వెంటనే సరిచేయండి

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలో భారీవర్షాలు వరదల మూలంగా నీటిలో మునిగిపోయి చెడిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, తెగిపోయిన విద్యుత్ వైర్లను వెంటనే సరిచేసి రైతులకు విద్యుత్‌సరఫరాను అందించాని కోరుతూ శుక్రవారం ట్రాన్స్‌కో ఎస్ఈ సుదర్శన్‌కు ఎంపిపి కొండ శంకర్ వినతిపత్రం అందించారు. భారీ వర్షాలతో అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలని ఆయన కోరారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిటిసి కన్వీనర్ పెగడ శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి ఉన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మొహర్రం వేడుకల్లో పొలిటికల్ పెద్దపులులు...!!!

మల్యాల, ప్రభాత వార్త:



ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు తమ ప్రచార కార్యకలాపాలని వినూత్న రీతిలో నిర్వహించడం తెలిసిందే. మొహర్రం పండుగ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం పెద్ద ఎత్తున పెద్దపులుల వేషాధారణలతో అంగడి బజార్ ప్రాంతంలో సందడి చేశారు. ఈ సందర్భంగా పెద్దపులి, సింహాలు పుర్రెలతో రాజకీయ పార్టీ సింబల్ కూడా ప్రదర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిమానులు మేడిపల్లి సత్యం పేరుతో, బిజెపి అభిమానులు బండి సంజయ్ పేరులో తమ వీపుపై రాయించుకుని పోటా పోటీగా సందడి చేశారు. ఇదిలా ఉండగా అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి మేడిపల్లి సత్యం కూడా పెద్ద పులులతో పాల్గొని నృత్యాలు చేసి, అంగన్ బజార్ వద్ద నెలకొల్పిన పీరీలను దర్శించుకోవడం పొలిటికల్ స్టంట్ గా మారింది. మరోవైపు బిజెపి మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, నూకపల్లి ఉప సర్పంచ్ నుల్గొండ సురేష్ తో పాటు బిజెపి నాయకులు కొందరు పెద్ద పులులతో కలిసి మొహర్రం వేడుకల్లో పాలుపంచుకున్నారు.

## తెలంగాణ గౌడ యువజన సంఘం ముఖ్య సలహాదారుడుగా గంగాధర్

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర గౌడ యువజన సంఘం ముఖ్య సలహాదారుడిగా, జగిత్యాల జిల్లా ఇంచార్జీగా మల్యాల మండల కేంద్రం కు చెందిన బావు గంగాధర్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర గౌడ యువజన సంఘం అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ నియామకం పత్రంను గంగాధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ... గౌడ సమాజానికి తాను చేస్తున్న సేవలను గుర్తించి తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్ తో పాటు రాష్ట్ర కమిటి సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ జాతి అభ్యున్నతికి పేద కార్మికుల హక్కుల కొరకు తాను అహర్నిశలు పాటుపడతానని అన్నారు.

## వరి నాట్లు వేసిన 287 ఎకరాలలో ఇసుక మేటలు

మల్యాల, ప్రభాత వార్త:



వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా మల్యాల మండలంలో వరి నాట్లు వేసిన పొలాలలో ఇసుక మేటలు వేసిన ప్రాంతాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ తో పాటు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని తక్కలపల్లి, లంబాడిపల్లి, తాటిపల్లి, ఓబులాపూర్, మద్దుట్ల, మానాల గ్రామాలలో అధికారులు సందర్శించారు. ఆయా గ్రామాలలో లోతట్టు ప్రాంతాలతో పాటు ఒర్రెలకు దగ్గరగా ఉన్న పొలాలలో వరి నాటు వేసిన పొలాలలో ఇసుక మేటలను గుర్తించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 287 ఎకరాలలో ఇసుక మేటలు వేసి వరినాట్లు నష్టపోయినట్లు అధికారులు తెలిపారు. సదరు గ్రామాల నష్టం పై ప్రాథమిక అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఆయన తో పాటు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏడిఏ టెక్నికల్ కల్పన, మండల ఏఈఓ లు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన రహదారులు నిర్మిస్తాం

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్**

చందుర్తి, ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. మండలంలో వర్షానికి కొట్టుకొని పోయిన ఎన్గల్ ప్రధాన రహదారి, సనుగుల-లింగంపేట రహదారిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షానికి రహదారులు పూర్తిగా కొట్టుకుపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే రహదారులకు మరమ్మత్తులు చేపడుతామని అన్నారు. వర్షభావ విపత్తు నష్టాలను వెంటనే అంచనా వేయాలని ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని అన్నారు. నష్ట నివేదికలను జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి, ముఖ్యమంత్రికి నివేదిస్తామని అన్నారు. అన్ని పార్టీల వారు రాజకీయాన్ని పక్కన పెట్టి ప్రజలకు, రైతులకు అండగా నిలవాలని అన్నారు. విపత్తు కారణంగా జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని, ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్‌లు లింగంపల్లి సత్తయ్య, దుమ్ము అంజయ్య, లింగంపల్లి కరుణాకర్, తహశీల్దార్ మజీద్, ఎంపిడిఓ రవీందర్, పంచాయతీ రాజ్ డిఈ భూమేశ్వర్, ఎఈ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న మండల పరిషత్ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ప్రజా పరిషత్ అధికారులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల క్రితం జిల్లలపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి తాను తీర్మాణం చేసి, ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని, ఈ మధ్య కాలంలో జిల్లలపల్లి గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్న సందర్భంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పంచాయతీ సెక్రటరీ ద్వారా గ్రామ సమాచారాన్ని సేకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ నియంతృత్వ ధోరణి అధికారులు అవలంబిస్తున్నారని అన్నారు. గత నాలుగు రోజుల క్రితం భారీ వర్షాలకు ఖమ్మంపల్లి గ్రామంలో పంటలు, ఇండ్ల నష్టం జరిగినప్పటికీ అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. మండలంలోని గ్రామాల్లో పర్యటించిన అధికారులు ఖమ్మంపల్లిలో ఎందుకు పర్యటించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమపై కక్ష సాధింపు చర్యలు మానుకొని, గ్రామ సర్పంచ్‌గా ఎలాంటిసమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఎంపిడిఓ, ఎంపీవోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎ.మధుసూదన్ రావు ను కాంగ్రెస్ ముత్తారం మండల మాజీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, పూల బోకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, ఆకోజు అశోక్, గాదం శ్రీనివాస్, చెల్కల జితేందర్, దాసరి చంద్రమౌళి గౌడ్, అమ్ము వెంకటస్వామి, అనుము రామస్వామి, అల్లం సంపత్ తదితరులున్నారు.

# బూడిద చెరువు నీరు రావడానికి ఎమ్మెల్యే బాధ్యత వహించాలి

- **కరకట్ట నిర్మించని కారణంగానే కాలనీలు జలమయం**
- **ఈ వరదలతో నష్టపోయిన వారికి లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలి**
- **వరదలతో నష్టపోయిన ప్రజలకు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం బి థర్మల్ పవర్ ప్లాంట్ బూడిద చెరువు తెగిపోయి ఎన్టీపీసీ మేడిపల్లి ఏరియాలోని పలు కార్మిక కాలనీలలో బూడిద నీరు రావడానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాధ్యత వహించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. అలాగే గడిచిన రెండు సంవత్సరాల కాలంగా సుందిల్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ ఎక్కువ అయినప్పుడు గోదావరిఖని పట్టణంలోని గంగానగర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీలు, న్యూపోరట్‌పల్లితోపాటు పలు కాలనీలలో వరద నీరు వచ్చి వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గోదావరి నదిపై కరకట్ట నిర్మాణం చేయించడం చేతకాని ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల ప్రజలు కష్ట నష్టాల పాలు అవుతున్నారని ఆయన తీవ్రమైన అభియోగం చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వరదలతో నష్టపోయిన కుటుంబాల కోసం ప్రతిపక్షాలు మాట్లాడితే రాజకీయం చేస్తున్నారని మాట్లాడటం సరికాదని బిఆర్ఎస్ నాయకుల మాటలను ఆయన ఖండించారు. వర్షాకాలం వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంత ప్రజలకు మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ క్షమాపణ చెప్పాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. గోదావరి నదికి ఇరువక్కల కరకట్ట



నిర్మించకపోవడం వల్లే గత ఏడాది నష్టం వాటిల్లిందని, ఈ వరద బాధితులకు పూర్తి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చందర్ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండంలో బూడిద చెరువు కట్ట తెగి ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఎమ్మెల్యే అనుచర వర్గం చేసిన బూడిద మాఫియా వల్ల నిరుపేదలు నష్టపోయారని తెలిపారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, టి.యుగేంధర్, గట్ల రమేష్, గాదం నందు తదితరులున్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లకే మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని గృహం లేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పొందుటకు అర్హులైన ప్రజల నుండి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 05,2023 వరకు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.రేషన్‌కార్డు,ఆధార్‌కార్డు, ఆదాయ, కుల సర్టిఫికేట్లతో పాటు జగిత్యాల నివాసి అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గతంలో దరఖాస్తు చేసుకొని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## వర్షానికి కొట్టుకుపోయిన రహదారి

చందుర్తి, ప్రభాతవార్త.

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చందుర్తి మండలం ఎన్గల్-బండపల్లి ప్రధాన రహదారి కొట్టుకుపోయింది. భారీ వర్షానికి కల్వర్టుపై నుంచి నీళ్లు పోవడంతోపాటు రోడ్డుపైన నీటి ప్రవాహం పెరగడంతో కల్వర్టును ఆనుకొని రహదారి కోతకు గురైంది. దీంతో బండపల్లి మీదుగా బావసాయి పేట, మల్లిమల్ల, నిజామాబాద్ జిల్లాకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. గత సంవత్సరం కూడా భారీ వర్షానికి రహదారి కోతకు గురైంది. అధికారులు స్పందించి వెంటనే రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరద ప్రభావిత గ్రామాల్లో బిజెపి నాయకుల పర్యటన

చందుర్తి, ప్రభాతవార్త.



భారీ వర్షాలకు చందుర్తి మండలంలో దెబ్బ తిన్న జోగాపూర్, ఎన్గల్ గ్రామాల్లో రహదారులను శుక్రవారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. జోగా పూర్‌లో లెవల్ బ్రిడ్జీ వద్ద నూతన బ్రిడ్జీ నిర్మించాలని, ప్రతి సంవత్సరం వర్షాలు వద్ద ప్రతీ సారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే ఎన్గల్ గ్రామంలో బ్రిడ్జీ పక్కన రహదారి పూర్తిగా కొట్టుకుపోయిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని, రహదారి పునరుద్ధరణ చేసి ప్రజా రవాణాను మెరుగు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు మొకిలే విజేందర్, ఆయోధ్య పర్శ రాములు, బిళ్ల నరేష్, కారుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్లపై కేజీ వీల్ ట్రాక్టర్స్

చందుర్తి, ప్రభాతవార్త.



తారు రోడ్లపై యథేచ్ఛగా కేజీ వీల్ ట్రాక్టర్స్ తిరగడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. చందుర్తి మండలంలో ఎన్గల్, మర్రి గడ్డ, మూడపల్లి, చందుర్తి తదితర గ్రామాల్లో కేజీ వీల్ ట్రాక్టర్లు తారు రోడ్లపై తిరగడంతో రోడ్డు పగుళ్ళ బారుతుంది. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్ల కేజీవీల్‌తో రోడ్లపై తిరగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తారు రోడ్లపైన కేజీ వీల్స్ ట్రాక్టర్లు తిరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ముత్తారం ఎస్ఐగా ఎ.మధుసూదన్ రావు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం ఎస్ఐగా ఎ.మధుసూదన్ రావు గురువారం రాత్రి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన బేతి రాములు కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ బదిలీ కాగా, మంథనిలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎ.మధుసూదన్ రావును ముత్తారం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మధుసూదన్ రావును పలువురు పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటి రథసారథి గుజ్జుల సురేందర్ రెడ్డికి ప్రముఖుల ప్రశంసల జల్లు

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పూర్వ విద్యార్ధులైన (ఎం బైపిసి) మిత్రబృందం మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటిని రిజిస్టర్డ్ నెంబర్ 163/2023 కరీంనగర్ జిల్లా అనే సంస్ధ స్థాపించాడు. ఈ సంస్థకు రథసారిధిగా గుజ్జుల సురేందర్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సంస్ధను స్ధాపించిన శుభ సందర్భంగా మొట్టమొదటిసారి తాము చదువుకున్న సరస్వతి నిలయమైన ప్రభుత్వ ఇంటర్ జూనియర్ కళాశాలలో హరితహారం నిర్వహించి, పండ్ల మొక్కలు నాటాలని పూర్వ విద్యార్ధులు ఎం బైపిసి 1986 - 98 కో ఎడ్యుకేషన్ బ్యాచ్ కళాశాల మైదానంలో పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హుజురాబాద్ ఎమ్మార్వో చింతల కోమల్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పరమేశ్వర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వింజమూరి సత్యప్రసాద్, అలాగే రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రత్నం తదితరులు హజరైన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కోమల్ రెడ్డి మాట్లాడుతూ.... 38 సంవత్సరాల తర్వాత చదువుకున్న కళాశాలను గుర్తు పెట్టుకుని హరితహరం నిర్వహిస్తున్న ఎం బైపిసి 1986 - 1988 పూర్వ విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటి రథసారధి అయిన గుజ్జుల సురేందర్ రెడ్డి పై ప్రశంసలు జల్లు కురిపించారు. మొక్కలు నాటడం చాలా మంచి విషయమని ఒక సమూహాంగా ఏర్పడి విజయవంతం చేసినందుకు సురేందర్ రెడ్డికి సొసైటి సభ్యులైన గుంటి రవీందర్, బండ శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, కొర్ని సమ్మిరెడ్డి, భూపతి సంపత్ లకు అలాగే ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న హుజురాబాద్ మిత్రులైన మిల్కూరి రామచంద్రం, దేవత రవి, కేసరి మధుకర్, పరకాల జయశ్రీ, సీత, విజయ నిర్మల, రమాదేవి, క్యాస శోభ, పూర్వ విద్యార్ధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం బైపిసి విద్యార్ధులు కరీంనగర్, హుజురాబాద్, హన్మకొండ ప్రాంతాలలోని వారు హజైన్నారు. పూర్వ విద్యార్ధులు స్థానిక మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యకు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వినయ్, మున్సిపల్ కార్మిక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపిన జిపి కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న గాని పట్టించుకోకుండా ఉన్న ప్రభుత్వం సమస్యలను పరి ష్కారం చేయకుండా ప్రభు త్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండ డాన్ని నిరసిస్తూ శుక్రవారం జమ్మి కుంట మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు జమ్మి కుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బతుకమ్మ ఆటపాటలతో ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం మద్దతు తెలిపారు. ఇప్పటికైనా కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేశారని అన్నారు. వారికి ఎంత చేసిన ప్రభుత్వం వారికి తక్కువే అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ చొరవ తీసుకుని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## విజయం వైపు ప్రయాణించాలి

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రేషర్స్ డే వేడుకలు వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక వేత్త, ముఖ్య వక్త అమిరినేని సందీప్ పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అవరోదించాలంటే ప్రణాళిక బద్దంగా కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాగంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాటాలడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల అంకితబావంతో చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జీవితంలో ఉన్నతమైన విజయాలను అందుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్‌కుమార్, వెంగళహరిప్రసాద్, అద్యాపకులు స్వప్న ఆంజనేయులు, జగన్, గంగాధర్, రాజేశం, నారాయణచారి, మౌనిక, అనూష, రేఖ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హిమ్మత్‌నగర్ గ్రామంలో కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణి

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండల హిమ్మత్‌నగర్ గ్రామంలో బారీ వర్షాల వలన వరద నీరు ఇండ్లలోకి చేరిన కుటుంబాలను గంగాధర మండల బిజేపి శాఖ ఆద్వర్యంలో బిజేపి రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి శుక్రవారం నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వరద నీరు ఇళ్లలోకి చేరి ఆస్థి నష్టం జరిగిందని వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణం ఇరువై వేల రూపాయాల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆస్తి నష్టం, ఇల్లు కూలిపోయిన వారికి తక్షణం గృహ లక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుక శ్రావణ్ కుమార్, అసెంబ్లి కన్వీనర్ చొప్పదండి కోల అశోక్, మండల అద్యక్షులు, రెండ్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి సర్వ శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల ప్రణయ్, బిజెవైఎం మండల ఉపాధ్యాక్షులు ఆకుల మనోహర్, బిజేపి నాయకులు వద్నాల రాజు, తదితరులు పాల్గోన్నారు.

## 30న మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల మోకుదెబ్బ మహాసభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 30న మంచిర్యాల జిల్లా కేంద్రంలో చార్వక ఆసుపత్రిపైన మంచిర్యాల, పెద్దపల్లి రెండు జిల్లాల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మడ్డి ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి బెందే నాగభూషణం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, జాతీయ కార్యదర్శి జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్‌తోపాటు పలువురు ముఖ్యులు హాజరవుతారని తెలిపారు. గీత కార్పొరేషన్ చైర్మన్‌కు రెండు జిల్లాల గౌడ కులస్తులచే సన్మానించడంతోపాటు రెండు జిల్లాల నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరుగుతుందని చెప్పారు. రెండు జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల గౌడ కులస్తులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ముంపునకు గురైన ప్రజలను వెంటనే ఆదుకోవాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరి పరిసర ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, కాంగ్రెస్ రామగుండం నాయకులు జనక్ ప్రసాద్ శుక్రవారం వినతి పత్రం అందజేసి కోరారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో మాట్లాడి ప్రజలు పరిస్థితి వివరించారు.

# చొప్పదండి వార్త



## ఎస్సైకి అభినందనలు తెలిపిన అంబేద్కర్ సంఘం సభ్యులు

రామడుగు ప్రభాతవార్త:



మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై తోట తిరుపతిని తెలంగాణ అంబేద్కర్ సంఘం సభ్యులు శుక్రవారం మార్యదపూర్వకంగా కలిసి బొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలన చేసి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిరుపేదలకు జరుగుతున్న అన్యాయం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం చొప్పదండి నియోజక వర్గ అద్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్, మండల అద్యక్షులు పర్లపల్లి మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని చిప్ప కుర్తి గ్రామానికి చెందిన బుర్ర వీరగౌడ్ కొద్ది రోజుల క్రింత తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాద వశా త్తు మోకు జారీ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మే రకు బాదిత కుటుంబానికి న్యాయం చేసేందుకు సర్వాయి పాపన్న గౌడ్ మోకు దెబ్బ సంక్షేమ సంఘం నాయకులు తాడి కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్‌కు సమాచారం అందించగా బిసి కార్పోరేషన్ చైర్మెన్ బుర్ర వెంకటేశం గౌడ్ బాదిత కుటుంబానికి ఇరువై ఐదు వేల రూపాయల ఆర్థిక సహయం మంజూరు చేశారు. దీంతో సర్వాయిపాపన్న గౌడ్ మోకు దెబ్బ సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం మృతుడు బుర్ర వీరాగౌడ్ కుటుంబ సభ్యులకు ఇరువై ఐదువేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాదిత కుటుంబ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి నియోజక వర్గ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌరవ అద్యక్షులు బుర్ర రాజయ్య గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యాక్షులు మడ్డి శ్యామ్ సుందర్ గౌడ్, రామడుగు మండల యూత్ అద్యక్షులు మడ్డి మనోజ్ గౌడ్, బుర్ర మల్లయ్య, నేరెళ్ల ప్రశాంత్ రాజు, తదితరులు పాల్గోన్నారు.

## బారీ వర్షానికి కూలిన ఇల్లు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన అన్నారం మల్లేశం ఇల్లు గురువారం కురిసిన వర్షానికి కూలిపోయింది. అర్ద రాత్రి తర్వాత ఒక్క సారిగా కూలి పోవడం అప్రమత్తంగా ఉండడంతో ప్రమాదం తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**



వేములవాడ, ప్రభాతవార్త :

గత 23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని 12769 గ్రామాల 50 వేల మంది కార్మికుల సమ్మె చేస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటు అని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తున్న కార్మికులకు భీమ్ ఆర్మీ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా కనీస వేతనాలు లేక చాలీ చాలనీ జీతాలు 8 వేల రూపాయలతో ఇంటిని పోషించలేక నానా అవస్థలు పడుతున్నారని, కరోనా వంటి సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ఊరికి సేవలం దించారని, మోడీ స్వచ్ఛ భారత్, కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత వంటివి చిత్తశుద్ధితో అమలు చేశారని, నూటికి 90 శాతం కార్మికులు దళితులు ఉన్నారని కాబట్టే ప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి కార్మికుల డిమాండ్లను జీవో నెంబర్ 60 కనీస వేతనాల ప్రకారం 19 వేతు జీతాలు పెంచాలని, గ్రామపంచాయతీ నుండి కాక నేరుగా వారి అకౌంట్లో జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డు ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం తొలగించి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు మహేష్, రాకేష్, అజయ్, పంచాయతీ కార్మికులు శేఖర్, మహేష్, ఎల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వివాహిత వైద్యానికి 10 వేలు ఆర్థికసాయం**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు 3వ వార్డు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్. వేములవాడ పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీకిఇ చెందిన రాశి అనే వివాహిత తన భర్త తనను అత్తగారింటికి తీసుకుపోవడం లేదనే మనస్తాపంతో రెండు నెలల క్రితం టాయిలెట్ క్లీనర్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లోని పలు ఆసుపత్రులు తిరిగి లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అయినప్పటికీ రాశి ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడం, కుటుంబ సభ్యుల చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో వేములవాడ పట్టణంలోని ఆనందరెడ్డి ఆసుపత్రికి తీసుకువచి ్చ చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ విజయ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించిరి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడంతో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం పదివేలు ఆర్థికసాయం అందించారు. రాశికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యుల సాయంతో రాశిని కరీంనగర్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువు కట్టలను పరిశీలించి అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీపీ పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని సారంపల్లి, ఒబులాపూర్ గ్రామాలలో చెరువు కట్టలు తెగే ప్రమాదం ఉందని స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకొని మండల ఎంపీడీవో లచ్చాలు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు కట్టలను ఎంపీపీ పడగల మానస పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల కలగకుండా ఆరక్ష ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టులను పరిశీలించడం జరిగిందని, వాటి మరమ్మ తుల కోసం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు కొయ్యడ రమేష్, నందగిరి నర్సయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపిడివో లచ్చాలు, ఇరిగేషన్ ఏఈ రాహుల్ లి.జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, మైనార్టీ నాయకులు ఎండీ హమీద్, నాయకులు కొత్త సంతోష్ గౌడ్, వంగ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కార్పెట్ కవర్లు, హైజ్డక్ కిట్లు పంపిణీ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు వర్షానికి కురుస్తుండడంతో వారికి రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో కార్పెట్ కవర్లను, బీద విద్యార్థులకు హైజ్డక్ కిట్లను ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సభ్యులతో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ క్లబ్ సభ్యులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, వైస్ చైర్మన్ ప్రయాకర్‌రావు, వేణుకుమార్, సెక్రటరీ శివ, క్యాషియర్ బుడిమే శివప్రసాద్, ఆదర్శ క్లబ్ అధ్యక్షులు మోర కిరణ్, ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, సామల శ్రీనివాస్, బాలు, ప్రభాకర్, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా జడ్పీటిసి బియ్యం వితరణ...

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలో రామచంద్రాపూర్ గ్రామం లో మొహర్రం(పీరీల) పండుగను పురస్కరించుకొని జడ్పీటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి ముస్లిం సోదరులకు 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే జడ్పీటిసి మొహర్రం పండుగ సందర్భంగా బియ్యాన్ని అందజేసినట్లు బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. మొహరం పండుగకు బియ్యాన్ని అందజేసిన జడ్పీటిసికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసపల్లి సరస్వతి రామచంద్రం, అనిల్‌రెడ్డి, రషీద్, విజయ్, ఆఫ్రోజ్, గంధం శ్రీనివాస్, గడం రామచంద్రం, ముస్లిం సోదరులు మాలంగు, జాపర్, నజీర్, అక్తర్, మదర్ సాబీర్ తదితరులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## రూరల్ సిఐ, ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య

తంగళపల్లి, ప్రభాతవార్త :



కొత్తగా విధుల్లో చేరిన సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లును వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, వేణుగోపాల్‌పూర్ సర్పంచ్ కాయితి బాలయ్య, బిఆర్ఎస్ నాయకులు సిద్దన్నలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన..

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కోలా చంద్రం, మండల ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యురాలు లింగంపల్లి కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షులు కంసాని రవీందర్, ఆత్మకూరు తిరుపతి, పెంట రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

**- 23వ రోజుకు చేరిన నిరవదిక సమ్మె**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** తమ సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ చేపట్టిన నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరుకోగా శుక్రవారం కార్మికులు ఉరివేసుకుని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు దుండ్రపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల మహేష్, బెజగం రాజశేఖర్, మానువాడ పరమేష్, కంసాని రాజనర్సు, ఆలుగొండ ఎల్లయ్య, రూరల్ మండల అధ్యక్షుడు మల్లారం గంగరాజు, ప్రధాన కార్యదర్శి అచ్చ కాంతయ్య, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

మంథని వార్త

# ముంపు భాదితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

మంథని - ప్రభాతవార్త

ఆకాలవర్షాలతో మంథని మండలం అతలాకుతలమై పోయిందని గోదావరినది మానేరు నది పరివాహాక గ్రామాల్లోని పంటపోలాలు పూర్తిగా ధ్వంసమైపోయాయని వర్షాలతో పాటు బ్యాక్‌వాటర్‌తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరినది, మానేరునది వరదలతో తీవ్రంగా నష్టపోయిన గోపాల్‌పూర్, ఉప్పట్ల, విలోచవరం గ్రామాలను ఆయన సందర్శించారు. గోపాల్‌పూర్, చిన్న ఓదాల, పెద్దఓదాల గ్రామంలో మానేరు నదిలో ఇసుక క్వారీల మూలంగా ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఇసుక క్వారీల వారు గుట్టలు గుట్టలుగా ఇసుక మేటలను పోలాల్లో నిల్వచేసుకోవటంతో వర్షాలు వరదల మూలంగా ఇసుకమేటలు అన్ని ఇతర పంటపోలాల్లోకి చేరటంతో రైతుల పంటలు పూర్తిగా ధ్వంసమై పోయాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇసుక మేటలతోనే పూర్తిగా పంటపొలాలు నాశనమైపోయాయని ఆయన పేర్కొన్నారు. ఇసుక మేటల ద్వార నీటమునిగిన పంటలను అధికారులు సర్వేచేసి తక్షణమే రైతులకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాక్ వాటర్ తో నీటమునిగిన పంటపోలాలను జాయింట్ సర్వే చేపట్టాలన్నారు. గోపాల్‌పూర్ మానేరు నది



తీరం వరకు వాహనాలు వెళ్లటానికి దారిలేకపోవటంతో ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు స్వయంగా ట్రాక్టర్‌ను నడిపించుకుంటూ వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. అదేవిధంగా అక్కడి నుండే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే నీటమునిగిన పంటపోలాలను సర్వేచేయించి రైతులకు పరిహారం అందించే విధంగా చూడాలని కోరారు. ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు, కాం గ్రెస్ నాయకుడు శశిభూషణ్‌కాచే తోపాటు పలువురు పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్యపడవద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

మంథని రూరల్ - ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలతో గోదావరి, మానేరు నదులు ఉపొ ్పంగి పరివాహక గ్రామాల రైతులకు సంబంధించిన పంటపోలాలు పూర్తిగా ముంపుకు గురికావటంతో రైతులు ఆందోళన చెందుతుండగా రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి భరోసా ఇచ్చారు. శు క్రవారం మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి, నాగెపల్లి, చిన్నఓదాల గ్రామాల్లో ఆయన పర్యటించి నష్టపోయిన రైతుల పంటపోలాలను, ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఉహించని విదంగా భారీ వర్షాలు కురిసాయని కరీంనగర్, వరంగల్ లాంటి పట్టణాలు వరదముంపులో చిక్కుకున్నాయని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లా మోరంచవాగు ఉప్పొంగటంతోనే మానేరునదికి ఊహించని రీతిలో వరదనీరు వచ్చిచేరిందన్నారు. దీని ప్రభావంతో రైతుల పంటపోలాల్లో ఇసుకమేటలు వేశాయని ఇసుకమేటలు వేసిన పంటపోలాలకు అదేవిధంగా నీటమునిగిన పంటలకు ప్రభుత్వం పరంగా పరిహారం ఇప్పించే విధంగా అధికారులతో సర్వేచేయించాలని కలెక్టర్‌కు కోరనున్నట్లు ఆయన



తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అలాంటి చోట్ల విద్యుత్ అధికారులు వెంటనే మరమ్మత్తులు చేయించి రైతులకు అందుబాటులోకి విద్యుత్ ను తీసుకరావాలని ఆయన విద్యుత్ అధికారులకు సూచించారు. వరదల్లో ఇబ్బందులు పడ్డ రైతులను ప్రజలను ఆదుకునేవిధంగా తనవంతు కృషిచేస్తానన్నారు. ఆయన వెంట ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డితో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆనాలోచిత విధానాలతో మంథని ప్రాంతానికి భారీ నష్టం

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆనాలోచిత విధానాలతోనే మంథని ప్రాంతానికి ప్రతిసారి వరదల ముంపు ఏర్పడుతుందని మంథని పట్టణానికి వరద ముంపు రాకుండా ప్రభుత ్వం శాశ్వత పరిష్కారం చేయాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరి, మానేరు నదుల ప్రభావంతో ముంపుక గురైన ప్రాంతాలను వరదల్లో నష్ట పోయిన గ్రామాలను సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంథని బొక్కలవాగులో చెక్‌డ్యాం నిర్మాణంతోనే ప్రతిసాసరి వరదనీరు రివర్ ్స రావటంతో మంథని ప్రాంతం ముంపునకు గురవుతూ తీవ్రనష్ట ం వాటిల్లుతుందని దీనిపైన అదేవిధంగా ఎల్‌మడుగు వద్దవెడలు ్ప తక్కువ ఉండటంతో గోదావరినది వేగం తగ్గి అక్కడి నుండి నీరు రివర్స్ రావటంతో ఎక్లాస్‌పూర్, ఖానాపూర్, సూరయ్యపల్లి, మంథని పట్టణం ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని దీనివిషయంలో ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులతో సర్వే చేయించి శాశ్వత పరిష్కారం చూపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బొక్కలవాగు వరదనీరు పట్టణంలోకి రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకునే విధంగా ఇరిగేషన్ అధికారులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఆనాలోచిత విధానాలతో వరద ముంపుకు గురవుతున్న ప్రతి రైతుకు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మంథని మండలానికి వరద ముంపు ఉంటుందని తెలిసినను అధికారులు ఏలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ప్రకృతి



వైపరీత్యాలను ఎవరు ఆపలేరని కాని మంథని ప్రాంతంలో మానవతప్పిదంతోనే వరద ముంపుకు గురవుతుందన్నారు. గత సంవత్సరం జరిగిన వరదల ప్రభావంతో అధికారులు ముందస్తు చర్యలు సకాలంలో తీసుకోలేక పోయారని ఆయన అన్నారు. కాళేశ ్వరం ప్రాజెక్టు వివిధ బ్యారేజీ మూలంగా ప్రమాద ముంపు ఉందని తాము ప్రతిసారి ప్రభుత్వానికి చెపుతున్నను పటి ్టంచుకోవటం లేదన్నారు. మంథని ప్రాంతంలో వరద నష్టం జరుగకుండా ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేయాలన్నారు. దీనితో రైతులకు ప్రజలకు ఏలాంటి నష్టం వాటిల్లదన్నారు. గత సంవత్సరం బారీ వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులకు ఇంతవరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదని మళ్లీ వరదల్లో రైతులు తీ వ్రంగా నష్టపోయారని ప్రభుత్వ రెండు సంవత్సరాల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు శశిభూషణ్ కాచే, చంద్రు రాజమల్లు ఉన్నారు.

# ప్రవీణ్‌ను కలిసిన చల్మెడ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో శుక్రవారం బిఆర్‌ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహరావు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌ను కలిశారు. అక్కడి స్థానిక నేతలు కలిసి టీ తాగుతూ కాసేపు ముచ్చటించారు.

# నాగెపల్లి గ్రామ వరద భాదితులకు కాంగ్రెస్ పార్టీ బియ్యం పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



భారీవర్షాలు వరదలతో మంథని మండలం నాగెపెల్లి గ్రామంలోనికి మానేరు వరద వచ్చి తీవ్రంగా ప్రజలు తీవ్రంగా నష్టం చేయటంతో వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. నాగెపలి ్ల గ్రామంలో చాలా ఇండ్లలోకి వరదనీరు వచ్చి వారి వస్తువులన్ని కొట్టుకపోయాయని అదేవిధంగా నిత్యవసన సరుకులు లేకుండా పోవటంతో స్పందించిన ఎమ్మెలే ్య శ్రీదర్‌బాబు కాంగ్రెస్ నాయకుల ద్వార గ్రామస్థులకు బియ్యంతో పాటు మంచినీళ్ల బాటిళ్లను సరఫరాచేశారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు బండం మదు, అడవిసోమన్ పల్లి సర్పంచ్ కోటారి శారద బాపు, దబ్బెట మహేందర్, మాచిడి రమేశ్‌గౌడ్, కుంభం సమ్మయ్య, ఆకాశ్, కుమార్, సమ్మిరెడ్డి, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలకు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్దరించండి

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలో భారీ వర్షాలు వరదల మూలంగా ముంపుకు గురైన గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేకుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ముంపు గ్రామాలకు వి ద్యుత్‌స రఫరాను పునరుద్దరిం చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్‌ను జడ్పీ చైర్మన్ పుట్ట మదు కోరారు. శుక్రవారం ఎన్టీపిసిసి ఇల్లందు గెస్ట్‌హౌజ్‌లో జిల్లా ప్రత్యేక అదికారి, కలెక్టర్‌తో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలతో గోదావరి, మానేరు పరివాహన ప్రాంతాల్లో వరదలతో వేలాది ఎకరాల పంటపోలాలు నీటిలోమునిగి పోయాయని మరికొన్ని చోట్ల ఇసుకమేటలు వేశాయని ఆయన తెలిపారు. కాగా ఇసుక మేటలు వేసి నష్టపోయిన పంటపోలాలను అధికారులతో సర్వే చేయించాలని ఆయన కోరారు. అనేక గ్రామాల్లో వరద ఉధృతికి విద్యుత్ స్థంబాలు వైర్లు నేలకొరిగాయని దీనితో అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్దరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వరదల్లో ఇబ్బందులు పడ ్డ రైతులకు, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టి వారికి సాయం అందించాలని ఆయన కోరారు. వరద ముంపుకు గురైన గ్రామాలను స్వయంగా పర్యటించి పరిశీలించాలని ఆయన కోరారు.

# సరస్వతి పంప్‌హౌజ్‌కు పొంచి ఉన్న వరద ముంపు

మంథని - ప్రభావార్త

మంథని మండలం పార్వతిబ్యారేజీ దిగువన ఉన్న సరస్వతి పంప్‌హౌజ్ కు వరద ముంపు పొంచి ఉంది. భారీ వర్షాలతో సిరిపురం గ్రామం మీదుగా వచ్చే వాగు వరద నేరుగా సర్వస్వతి పంప్‌హౌజ్‌ను చుట్టుముట్టడంతో పంప్‌హౌజ్‌లోని బాహుబలి మోటర్లకు ప్రమాదం పొంచి ఉంది. గత సంవత్సరం వరదల్లో సరస్వతి పంప్‌హౌజ్ చిక్కుకోవటంతో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. మళ్లీ వరదల మూలంగా సరస్వతి పంప్‌హౌజ్ గోడల వరకు వరదనీరు రావటంతో అధికారులు అప్రమత్తమైయ్యారు. ఇదిలా ఉండగా సిరిపురం గ్రామం మీదుగా వచ్చే వాగు గోదావరినదిలో కలవటానికి అడ్డుగా ప్రాజెక్టు గోదలు నిర్మించటంలో వాగులోకి వచ్చిన వరద నేరుగా పంప్‌హౌజ్ వైపు వెలుతుంది. గతసంవత్సరం ఇదేవిధంగా పంప్‌హౌజ్‌లోని వరదనీరు చేరి బాహుబలి మోటర్లు చెడిపోవటంతో కోట్లాడి రూపాయలతో రిపేర్లు చేయించింది ప్రభుత్వం. మళ్లీ పంప్‌హౌజ్‌కు వరద ముంపు ఉండటంతో అధికారులు అప్రమత్తమైయ్యారు. కాని వరద తగ్గక పోవటంతో అధికారులు ఏంచేయాలో తెలియటం లేదు. ఒకవేళ పంప్‌హౌజ్‌లోనికి వరదనీరు చేరితే మళ్లీ కోట్లల్లో నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

# ముంపు గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేశాం

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లో భారీవరా ్షలు వరదల మూలంగా విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అదేవిధంగా విద్యుత్ స్తంబాలు నేలకొరగటంతోపాటు విద్యుత్‌తీగలు తెగిపడటంతో విదు ్యత్ సరఫరాను ముంపు గ్రామాలకు తొలగించిన ఒక్కరోజులోనే తిరిగి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ బొంకురి సుదర్శన్ తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్షాలు వరదల కారణంగా పెద్దపల్లి జిల్లాలోని నాలుగు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేవయటం జరిగిందని వర్షాలు తగ్గుముఖం పట్టడటంతో పాటు వరద ఉధృతి తగ్గటంతో తిరిగి ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసిన గ్రామాలైన అడవిసోమన్‌పల్లి, నాగెపల్లి, చిన్న ఓదాల, ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాను యధావిధిగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వర్షాలు వరదల మూలంగా జిల్లాలో 626 విద్యుత్



ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేశామన్నారు. అదేవిధంగా మరో 256 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నీటిలోమునిగి ఉన్నాయని ఆయన తెలిపారు. విద్యుత్ స్థంబాలు ఎన్ని నేలకొరిగాయో, ఎక్కడెక్కడ విద్యుత్‌వైర్లు తెగిపోయాయో వరద ప్రభావం తగ్గిన తరువాత తెలుస్తుందన్నారు. వరదలతో విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లిందని జిల్లాలో ముత్తారం మండలంలో ఎక్కువగా నష్టం వాటిల్లిందన్నారు. ఈ సమావేశంలో మంథని డీఈ శివరాం, ఏఈలు సిహెచ్ మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇంకా ఎన్నిఏండ్లు మంథని ప్రజలు నష్టపోవాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం ప్రజలు ఇంకా ఎన్ని సంవత్సరాలు వరదలతో నష్టపోవాలని దీనికి పరిష్కార మార్గం చూపేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో మానేరునది వరదలతో నష్టపోయిన అడవిసోమన్‌పల్లి, నాగెపల్లి, మల్లారం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో మంథని ప్రాంత ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకపోయినను ప్రతిసంవత్సరం వరదల మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. బ్యాక్ వాటర్‌తో అనేక గ్రామాల ప్రజలు పంటలు పండిచుకునే పరిస్తితిలో లేరని వ్యవసాయ భూములు ఏడాదికాలం ముంపులోనే ఉంటున్నాయని వీటిగురించి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఒకరిపైన ఒకరు విమర్శించుకోవటానికే సరిపోతుందన్నారు. ప్రజల అవసరాలను ఏనాడు పట్టించుకోలదన్నారు. గత సంవత్సరం మంథని పట్టణం పూర్తిగా నీటమునిగితే ఒక్క రూపాయి కూడ పరిహారం ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. వరదల నివారణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోరబోయిన మల్లికార్జున్, వీరబోయిన రాజేందర్, తోట్ల రాజు, గుమ్మడి నవీన్, కాసిపేట మల్లేష్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలతో హత్యకు పాల్పడిన ఇద్దరు అరెస్టు

మల్యాల, ప్రభాత వార్త:

ఇద్దరు అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూతగాదాలో ఈ నెల 26 న మల్యాల మండలం మద్దుట్ల లో బర్ల చిన్న మల్లయ్య (50) హత్య కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు శనివారం మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. మద్దుట్ల గ్రామంలో అన్నదమ్ములైన బర్ల ఎర్రయ్య, చిన్న మల్లయ్యల భూముల వద్ద ఒర్రె వద్ద విషయంలో ఎప్పటి నుంచో హద్దుల పంచాయతీ తగాదాలు ఉన్నాయని, దీంతో ఎప్పటికైనా చిన్న మల్లయ్య ను చంపాలన్న కక్షతో ఉన్నారని, ఈ క్రమంలో ఈనెల 26న ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చేరిన వరద నీరుని చిన్న మల్లయ్య దారి మళ్ళింపునకు సిమెంట్ పైపులను ట్రాక్టర్లు తెప్పించి వాటి ద్వారా ఒర్రెలో పడేందుకు పనులు చేపట్టగా చిన్న మల్లయ్య అన్న కొడుకు గంగారెడ్డి ఎర్రయ్యలు అడ్డుకుని గొడవపడ్డారని సిఐ కోటేశ్వర్ వివరించారు. పైపులు వేయవద్దని వారు చిన్న మల్లయ్య తో వారించిన ఫలితం లేకపోవడంతో అప్పటికే అతని చంపాలన్న ఆలోచనలో ఉన్న గంగారెడ్డి సమీపంలోని గుడెసెలో గల గొడ్డలితో దాడి చేసి హత్యకు పాల్పడినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి వెంటనే మృతుడు చిన్న



మల్లయ్య భార్య మల్లవ్వ కొడుకు మహేందర్ రాగ వారిని కూడా చంపుతామని బెదిరించారు. కాగా కేసులో ఉన్న భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేయగా శుక్రవారం రోజు రామన్నపేట చౌరస్తా వద్ద హత్యకు పాల్పడిన గంగారెడ్డి (28), ఎర్రయ్య (58) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ కోటేశ్వర్ తెలిపారు. ఈ సమావేశంలో మల్యాల తీగల అశోక్, కానిస్టేబుల్ నల్ల మహేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలపై, మీడియా సంస్థలపై ఆంక్షలు అప్రజాసామ్యం

## -- పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థి సంఘాలు, మీడియా సంస్థలు బయటకు తెస్తున్నారని ప్రభుత్వం అనాధికార నిషేదాన్ని ఆంక్షలు అమలు చేయడం అప్రజాస్వామికమని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌళిక వసతులు లేవని, విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, విద్యార్థి సంఘాలు, ప్రభుత్వాన్ని ఎంత ప్రశ్నించిన వారిలో చలనం లేకుండా పోయిందని, విద్యా వ్యతిరేక విధానాలను మానుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిస్థితులపై ప్రశ్నిస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తున్న



విద్యార్థి సంఘాలపై మీడియా సంస్థలపై ఆంక్షాలు సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు లోకి రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# చెరువులకు గేట్లును బిగించి వర్షాకాలం ముందు నీటిని 50శాతం ఉండేలా చర్యలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వర్షపు వరద పట్టణంలోకి రాకుండా మధ్య మానేరులో శాశ్వతంగా వెళ్లేలా ప్రత్యామ్నాయల మార్గాలను అన్వేషిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలు, ధోభీ ఘట్, పెద్ద బోనాల, బైపాస్ కల్వర్టు, జంగవాని కుంట, చిన్న బోనాలలో తెగిన పెద్ద చెరువు, చంద్రపేట ఈదుల చెరువు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోకి నిన్న వచ్చిన సర్ప్లస్ వాటర్ సోర్స్‌ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అధ్యయంనం చేసి విశ్లేషించామాన్నరు. భారీ వర్షాల వల్ల వెంకంపేట కాలనీలకు వరదలు వచ్చినందున మంత్రి కేటీఆర్ మార్గదర్శనం మేరకు ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకోవాడానికి ఇరిగేషన్, మున్సిపల్ , రెవిన్యూ అధికారులతో చర్చించామాన్నారు. కొత్త చెరువు మాదిరిగానే వర్షకాలంకు ముందే చెరువులలో ఉన్న వాటర్‌ను ఖాళీ చేసేలా, చెరువులు తెగి ప్రమాదాలు సంభవించకుండా చూసేదుంకు వాటికి గేట్లను బిగిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు వర్షా సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా స్వీయ జాగ్రత్తలను పాటించాలన్నారు. వాటర్ ఫ్లో ఉన్న చోటికి వెళ్ల వద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

సీజనల్ వ్యాదులు ప్రబలకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవలని అన్నారు. గ్రామలలో మంగళవారం, శుక్రవారం డ్రై డే, ఫ్రై డే పాటిస్తూ తమ ఇండ్లలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మత్తడి మీదుగా ఉధృతంగా వర్షపు నీరు ప్రవహిస్తున్న ప్రజలు చేపలు పట్టకుండా మానిటర్ చేయాలన్నారు. పార్క్‌ను మూసి వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈదుల చెరువు ఫ్రేమ్‌లు ఇప్పటికే బిగించినందుకు రెండు రోజుల్లో గేట్లు పెట్టాలని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ అదేశించారు. లెవెల్ అధారంగా పెద్ద బోనాల బైపాస్ కల్వర్టు నుంచి నేరుగా వరద నీరు మధ్య మానేరు జలాశయంలో కలిసేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి తనకు రిపోర్ట్ రెండు రోజుల్లో అందజేయా లన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలన్నారు. చిన్న బోనాల గ్రామంలో గండిపడిన పెద్ద చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గండి పడిన చోట ఇసుక బ్యాగులతో వెంటనే గండిని పూడ్చాలన్నారు. తర్వాత చెరువుకు శాశ్వాత మరమ్మత్తులు చేసి గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో అర్డీవో అనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్ల ఇరిగేషన్ అధికారి గంగ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గత 23 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం ప్రచార కార్యదర్శి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులతో సహాపంక్తి భోజనం చేశారు. ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని, తమ హక్కులను నేరవేర్చాలని, జీవో నెం 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రావబాపు, పైడిపల్లి నాగయ్య, గుర్రాల సారయనాయకులు బుర్ర సతీష్ గౌడ్, మహేష్ చారి, గట్టు అనిల్ గౌడ్, విరగోని కిరణ్ గౌడ్, బుర్ర రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు స్తంభించిపోతున్న రాకపోకలు

మోతె, జూలై 28, ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని రావిపహాడ్, బురకచర్ల తదితర గ్రామాల్లో చెరువులు నిండి మత్తడి దుంకుతున్నాయి. మరికొన్ని చోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో మండలంలోని విభలాపురం వాగు దాటలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పలు గ్రామాలకు సైతం రాకపోకలు స్తంభించాయి.

# మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా





- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట, రాజారం,జైన గ్రామాల్లో ఆర్ అండ్ బికి చెందిన 30 కోట్ల నిధులతో అంతర్గతంగా నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం కోసం శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు సైతం నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. అంతకుముందు ధర్మపురిలోని గోదావరి నది తీరాన్ని సందర్శించి, గోదావరి మాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా ఎస్పీ భాస్కర్ శుక్రవారం దర్శించుకున్నారు.సందర్భంగా ఎస్పీ ఆలయంలోకి రాగానే అర్చకులు వేద పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న ఎస్పీ స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటస్వామి,దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు





- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లు,వంతెనల మరమ్మత్తుల పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.శుక్రవారం రోజున జగిత్యాల మండలం గుండ్లపేట,అనంతారం మధ్యగల దెబ్బతిన్న రోడ్డు బ్రిడ్జిని స్థానిక శాసన సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు,కల్వర్టులు,వ్యవసాయ పంటలు,చెరువులు దెబ్బతిన్నాయని,గ్రామీణ ప్రాంత రవాణా సౌకర్యాలకు అంతరాయం కలిగాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు దెబ్బతిన్న రోడ్ల పనులు ఆయా శాఖల ద్వారా చేపట్టడం జరిగిందని,ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు.రానున్న 2-3 రోజుల వరకు పనులు జరుగుతున్నందున ప్రజలు సహకరించాలని కోరారు.వర్షాల వలన వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యావని,గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావడం జరిగిందని,అధికార యంత్రాంగం,ప్రజాప్రతినిధుల ముందస్తు చర్యల నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు, పొంగి పొర్లుతున్నాయని పంట పొలాలు దెబ్బతిన్నాయని వాటిని ఎన్యూమరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి,తహశీల్దార్ నవీన్,ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్,గ్రామస్తులు,సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి బ్యారేజీ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ



**మంథని - ప్రభాతవార్త:** గోదావరినదికి ఎగువనుండి వరదనీరు వస్తుండటంతో పార్వతి బ్యారేజీ వద్ద నీటిపారుదల అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా ప్రత్యేక అధికారి సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని సిరిపురం గ్రామశివారులోని పార్వతి బ్యారేజీని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యారేజీకి పైనుండి వస్తున్న ఇన్‌ఫ్లో వదులుతున్న అవుట్‌ఫ్లో గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పార్వతి బ్యారేజీకి 8లక్షల 80వేల క్యూసెక్కుల వరద వస్తుందని బ్యారేజ 74గేట్లను తెరిగి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద గురించి తెలుసుకుంటూ దిగువవ ప్రాంతాల వారిని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. వీరి వెంట కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు, ఎస్ఈ కరుణాకర్, ఈఈ ఓంకార్‌సింగ్, డిఈ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# వాటర్ ఫాల్స్, డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదు

- ప్రజలు పోలీసు వారికి సహకరించాలి
- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాజెక్టులు, డ్యామ్స్, చెరువులు, నాలాలు, వాగులు నిండుగా ఉన్నాయని, అట్టి పర్యాటక ప్రాంతాలకు ప్రజలు ఎవ్వరూ కూడా వెళ్లడానికి అనుమతి లేదని, కమీషనరేట్ పరిధిలోని ప్రజలు, యువత పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని తెలిపారు. ప్రస్తుతం వర్షం కొంచెం తగ్గుముఖం పట్టినప్పటికీ కమీషనరేట్ పరిధిలోని ప్రాజెక్టులు, చెరువులు, నాళాలు, వాగులు నిండుగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాలలో కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు కొంత మంది పోలీసు వారి హెచ్చరికలు, సూచనలు చేసిన పట్టించుకోకుండా వాహనాలతో వరద నీటి నుంచి దాటేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఆ చర్యలు ప్రమాదకరమని పేర్కొన్నారు. రేపు, ఎల్లుండి సెలవులు కావటట్టి చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి స్థానిక ప్రజలు, యువత వాటర్ ఫాల్స్, ప్రాజెక్ట్ పర్యాటక ప్రాంతాల నుంచి చూడ టానికి వచ్చే అవకాశం ఉందని, ముందస్తు ప్రజల భద్రత, ప్రాణ రక్షణను దృష్టిలో పెట్టుకొని తాత్కలికంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలని అన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పెద్దపల్లి పంచాయతీ అధికారి చంద్రమౌళి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** గత పదిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రజలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి పంచాయతీ అధికారి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం నర్సాపూర్, ధూళికట్ట, ఎలిగేడు, ముప్పిరితోట, రాములపల్లి గ్రామాల్లో పర్యటించారు. భారీ వర్షాల వల్ల మురికి నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీయాలని ఆదేశించారు. మంచినీటి బావులు క్లోరినేషన్ దోమలు వృద్ధి చెందకుండా పిచికారి చేయాలని అధికారులు అప్రమత్తతో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.వీరి వెంట ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డిలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎగువ మానేరును సందర్శించిన నాస్కాబ్ చైర్మన్

- గంగమ్మ తల్లికి పూజలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రెండు రోజులుగా పొంగి పొర్లుతున్న గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శుక్రవారం సందర్శించారు. మానేరులోకి వస్తున్న వరద నీటిని పరిశీలించారు. గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గానికి తలమానికం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దూకడం మూలంగా ఈ ప్రాంత రైతాంగం పూర్తి స్థాయిలో వరినాట్లు వేసుకునే అవకాశాలున్నాయన్నారు. అనంతరం ఉధృతంగా ప్రవహిస్తున్న లింగన్నపేట, మల్లుపల్లి లోతు వాగులను పరిశీలించారు. వాగు ఉధృతికి తెగిన మల్లుపల్లి రోడ్డును పర్యవేక్షించారు. ఆయన వెంట మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.